


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 10-06-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 260 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఉగ్రవాదం, అతివాదాన్ని ఉక్కుపాదంతో

# అణచివేయాలి

**చైనాతో స్నేహసంబంధాన్ని ఆహ్వానిస్తున్నాం**

**సరిహద్దు సమస్యలపై కీలక చర్చ**

**కింగ్‌డావోలో మోదీకి ఘనస్వాగతం!**



చైనా: షాంఘై సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లిన ప్రధానమంత్రి మోదీకి.. అక్కడి కింగ్‌డావో విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. అధికారులు, భద్రతా సిబ్బంది మోదీకి సాదరంగా స్వాగతం పలికారు. చైనాలోని కింగ్‌డావోలో రెండు రోజులపాటు జరగనున్న 'షాంఘై సహకార సంస్థ (ఎస్‌-సీవో) 18వ వార్షిక సదస్సులో ఎస్‌సీవో దేశాల ప్రతినిధులంతా పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో ఉగ్రవాదం, అతివాదం ఎదుర్కోవడంతో పాటు పలు అంతర్జాతీయ అంశాలపైనా నేతలతో తరువాయి 2లో

## తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

- ఈదురు గాలులు, భారీ వర్షాలు!
- 40-50 కిమీల వేగంతో ఈదురు గాలులు
- మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి
- వాతవరణ శాఖ ప్రకటన



విశాఖపట్నం: నైరుతి రుతుపవనాల రాకతో బంగాళాఖాతంలో ఏర్పడిన అప్పపీడనం బలపడి వాయుగుండంగా మారనుందని, ఈ నేపథ్యంలో రానున్న 24 గంటల్లో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతవరణ శాఖ శనివారం ప్రకటించింది. ఈ సందర్భంగా కోస్తా తీరం వెంట 40-50 కిమీల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.

ఈ సమయంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని, వేటకు వెళ్లొద్దని హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు రాయలసీమ, తరువాయి 2లో

## ముంబయిలో కుండపోత వర్షం

**అస్తవ్యస్తమైన నగరం .. రోడ్లన్నీ జలమయం**



ముంబయి: దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో నగరం అస్తవ్యస్తమైంది. పలు ప్రాంతాల్లో రోడ్లన్నీ జలమయమవడంతో వాహనాల రాకపోకలకు ఆటంకం తరువాయి 2లో

## 113 కేంద్రాల్లో టెట్ పరీక్ష



**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి**

**రెండోసారి డీఎస్సీ ద్వారా 10,351 పోస్టుల భర్తీ**

**ఏపీ హెచ్‌ఆర్‌డీ మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం: రేపటి నుంచి జరిగే ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖమంత్రి గంటా శ్రీనివాసరావు తరువాయి 2లో

## ముంబయిలో భారీ అగ్నిప్రమాదం

**ఇద్దరు అగ్నిమాపక సిబ్బందికి గాయాలు**

**కొనసాగుతున్న సహాయక చర్యలు**



వార్త 2లో..

### తెలంగాణ

## డయాగ్నోస్టిక్ హబ్ ప్రారంభం

**సర్కారు వైద్యంలో విప్లవాత్మక మార్పు** | **పేద ప్రజలకు ఇది ఓ వరం**

**ఉచితంగా 63 రకాల పరీక్షలు** | **ఐటి శాఖ మంత్రి కేటీఆర్**



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ డయాగ్నోస్టిక్స్ సెంట్రల్ హబ్ ప్రారంభమైంది. నారాయణ గూడ ఐపీఎం క్యాంపస్‌లో హబ్‌ను మంత్రులు లక్ష్మారెడ్డి, కేటీఆర్ ప్రారంభించారు. ఈ హబ్‌లో ఉచి తంగా 53 రకాల వైద్య పరీక్షలు ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. 106 కేంద్రాల నుంచి సెంట్రల్ హబ్‌కు నమూ నాలు రానున్నాయి. సెంట్రల్ హబ్ ప్రారంభోత్సవం సందర్భంగా వైద్య పరీక్షల కోసం కేటీఆర్ రక్త నమూనా ఇచ్చారు. అనంతరం ప్రసంగించారు.

నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానకు.. అంటూ గతంలో సినీ కవులు పాటలు రాశారని.. గతంలో ప్రభుత్వ వైద్యం పరిస్థితి దారుణంగా ఉండేదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తరువాయి 2లో

### ఆటోమేటిక్

## ఫుడ్ వెండింగ్ మెషీన్..

**భారతీయ రైల్వేలోనే తొలిసారి ప్రవేశం**



దిల్లీ: ప్రయాణికుల సౌలభ్యం మేరకు భారతీయ రైల్వేస్ తొలిసారిగా ట్యాబ్లెట్ ఆపరేటింగ్‌తో పనిచేసే ఆటోమేటిక్ ఫుడ్ వెండింగ్ మెషీన్‌ను ఏర్పాటు చేసింది. కోయంబత్తూర్-బెంగళూరు ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లో దీన్ని ఏర్పాటు చేశారు. రైల్వే ప్రయాణికులకు అవసరమయ్యే తినుబండారాలైన బిస్కెట్లు, చాక్లెట్లు, చిప్స్/కుర్‌కురే వంటి పదార్థాలన్నీ ఈ వెండింగ్ తరువాయి 2లో

## సాగునీటిపై జగన్‌కు అవగాహన లేదు



అమరావతి: సాగు నీటి రంగంపై ప్రతిపక్ష నేత జగన్‌కు ఏమాత్రం అవగాహన లేదని ఏపీ జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ ఎద్దేవ చేశారు. అవసరం అయితే ఆయనకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు సిద్ధమన్నారు. విజయవాడలో మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నీరు చెట్టు కింద పెద్ద ఎత్తున జల సంరక్షణ చర్యలు చేపట్టడం వల్లే రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భ జలాలు పెరిగాయని స్పష్టం చేశారు. ఆ ఫలాలనే వైకాపా తరువాయి 2లో







### పవన్ కల్యాణ్‌పై

## పరువునష్టం దావా వేస్తా!



**తనపై ఆరోపణలు బాధాకరం**

**ఎవరో రాసిచ్చిన కాగితాలను చదవడమేంటి?**

**పవన్ వ్యాఖ్యలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయి**

**రాజకీయ లబ్ధికోసమే పవన్ పర్యటనలు**

**క్షమాపణలు చెప్పాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు డిమాండ్**

విశాఖపట్నం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ యలమంచిలి నియోజకవర్గ అభివృద్ధిని గుర్తించకుండా అవగాహనా రాహిత్యంతో తనపై చేసిన తప్పుడు వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని, లేని యెడల పవన్‌పై పరువు నష్టం దావా వేస్తానని యలమంచిలి ఎమ్మెల్యే, విశాఖ గ్రామీణ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పంచకర్ల రమేశ్‌బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పంచకర్ల మాట్లాడుతూ.. ఎవరో రాసిచ్చిన స్క్రిప్టులను వేదికపై చదివి నిజానిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం తగదని హెచ్చరించారు. యలమంచిలి తరువాయి 2లో

# ముంబయిలో భారీ అగ్ని ప్రమాదం

ముంబయి: మహారాష్ట్ర రాజధాని ముంబయిలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.

ఫోర్ట్ ప్రాంతంలోని పటేల్ ఛాంబర్స్‌లో శనివారం తెల్లవారుజామున 4.30 గంటలకు ఈ ప్రమాదం జరిగింది. భవనం నుంచి మంటలు ఎగిసిపడు తుంటడంతో గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు.

దీంతో వారు అక్కడకు చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. దాదాపు 150 మంది సిబ్బంది 18 అగ్నిమాపక యంత్రాలతో మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నిస్తు న్నారు. భారీ ఎత్తున అగ్నికీలలు ఎగిసిపడుతుండటంతో సహాయకచర్యలకు ఆటంకం ఏర్పడుతోందని అధికారులు చెబుతున్నారు.

కాగా.. ప్రమాదం ధాటికి భవనంలోని కొంత భాగం కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు అగ్నిమాపక సిబ్బంది గాయపడగా.. వారిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# ఈనెల 11న ఇఫ్తార్ విందు

విజయనగరం: రంజాన్ మాసం సందర్భంగా ఈనెల 11వ తేదీన స్థానిక నాయుడు ఫంక్షన్ హాల్‌లో సాయంత్రం 6 గంటలకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసినట్లు జిల్లా కలక్టర్ డాక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముస్లిం సోదరసోదరిమణులంతా హాజరుకావాలని కోరారు. మైనార్టీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతున్నాదని, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ముస్లిం మత పెద్దలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

# నేటి నుంచి దాతృత్వ వారోత్సవాలు

విజయనగరం: ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు ది గోల్డెన్‌హెరిటేజ్ ఆఫ్ విజయ నగరం ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతృత్వ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ అడ్మిన్ రాధిక మంగిపూడి తెలిపారు. గత రెండేళ్ళుగా ఛారిటీ వీక్ పేరున జిల్లాలో వివిధ సంస్థలకు జిహెచ్‌వి ద్వారా సేవలు అందిస్తున్నమన్నారు. ఈ నెల 10న గురజాడ కళాభారతిలో జానపద కళారూపాల ప్రదర్శన, 11న పవిత్రాత్మ అనాధ శరణాలయంలో నెలవారి నిత్యావసరాల పంపినీ, 12న సంస్కృత కళాశాల వేదికపై ఉచిత వైద్య శిబిరం, 13న రెల్లివలస ప్రభుత్వ పాఠశాలలో ఖోఖో, కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ ఉంటుందన్నారు. 14న వేణుగోపాలపురం ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతికి బెంచీలు సదుపాయం కల్పిస్తామని, 15వ తేదీన బొప్పడాం గ్రామంలోని ప్రభుత్వపాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్ పుస్తకాలు, పెన్సిల్లు అందజేస్తామని 16న ఆనంద్ ఎన్‌కేవ్ వేదికపై పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బి.హెచ్.సూర్యలక్ష్మి, కె.ఆర్.కె. రాజు, రామకృష్ణ, అచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే

# దోమల నివారణ సాధ్యం

**జివియంసి జోన్ - 4 సహాయక వైద్యాధికారి మురళీమోహన్**




కంచరపాలెం : పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని జీవీఎంసీ జోన్ - 4 సహాయక వైద్యధికారి మురళీమోహన్ పేర్కొన్నారు. ఈ మేరకు జీవీఎంసీ 40 వ వార్డు పరిది వార్డు కార్యలయంలో శనివారం ఉదయం కీటక జనిత వ్యాధుల పై అవగాహన ర్యాలీ నిర్వహించారు . పరిసరాల పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ మలే రియా, చికెన్ గున్యా వ్యాధికి కారణమైన క్రిమి అతి సూక్ష్మామైందని ఈ వైరస్ ఏడిస్, ఈజిప్టి జాతి దోమల ద్వార రోగగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు సంక్రమిస్తుందన్నారు.

ఈ దోమలు సాదారణంగా పగటి పూట కుడతాయని ఈ వ్యాధిసోకినవారి వున్నట్లుండి తీవ్రమైన జ్వరం రావటం, తలనొప్పి ముఖ్యంగా నొసటిపై ఎక్కువగా నొప్పి ఉంటుందని అలాగే కీళ్ళ నొప్పులు, ఒంటిపై ఎర్రటి దద్దుర్లు రావడం వ్యాధి లక్షణాలన్నారు. కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు. ముఖ్యంగా ఇంటి లోపల బయట నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని అదే విదంగా వాడకం నీటి తొట్టెలను ప్రతి మూడు రోజుల కొకసారి శుభ్ర పరుచుకోవాలని, ఇంట్లో తప్ప కుండా దోమల తెరను ఏర్పాటు చేసుకువలని, జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు శ్యానేటరీ ఇనస్పెక్టర్ రమణ, పారిశుధ్య కార్మికులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# వెలుగు సంతకం... తిలక్ జీవితం







విజయనగరం :రెండు యుద్ధాలు మాట్లాడుతున్న దృశ్యం చూడాలంటే...రెండు సంఘర్షణలు మధ్య సయోధ్య కుదార్చాలంటే అతని మనో నిబ్బరాన్ని..నిశ్చయతని, స్వచ్ఛమైన మనోబలాన్ని వీక్షించాల్సిందే! అరుదైన మనుషులని అప్పుడప్పుడు చూస్తుంటాం వారిలోశ్రేష్టులు కళాప్రపూర్ణ డాక్టర్ కందాళ సుబ్రహ్మణ్య తిలక్. ఒక వైపు అహింసావాదం...మరో వైపు మన్యపోరాటం రెండు యుద్ధాల మధ్య రెంటిలో పాల్గొన్నా తనదైన మార్గం ఒకటుందని తెలిపి వారిలోంచే స్వాతంత్రోద్యమ చరిత్రలో తనదో పేజీని ఎంచుకున్నారు తిలక్.1920 జూలై 15వ తేదీన విశాఖలోని అల్లిపురంలో జన్మించారు. 5వ రోజునే తల్లి మరణించారు. అందుకే తనకు నామకరణం జరగలేదు. అందుకే స్వాతంత్రోద్యకాలంలో తిలక్ భావాలను కలిగిన వంశీయులు అతని పేరుని పెట్టారు. మూడేళ్ళు ఎస్.కోటలోని రేగ గ్రామంలో ఉంచారు. సవితి తల్లి దగ్గర పెరిగారు. జాతీయ నాయకుల మరణవార్తలు చదివి తోటి విద్యార్థులను పోగేసుకుని ఉద్యమాలని చిన్ననాడే నడిపేవారు. 10 ఏళ్ళ వయసులో ఉప్పుసత్యాగ్రహానికి నాలుగుమైళ్ళు దూరం నడిచి కుమిలి దగ్గర రాత్రి విడిది చేశారు. 1937లో ఇంటర్ చదివారు. రీడింగ్ రూమ్ (విశాఖ) భాట్లా సమక్షంలో ప్రసంగించారు. దాంతో అతనికి ఎందరో అభిమానులు ఏర్పడ్డారు. తదుపరి బెనారస్‌లో బి.ఎస్సీ చేశారు. అక్కడ నుండి అలహాబాద్ వెళ్ళి భారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి మాజరయ్యారు. దాంతో మహాత్మాగాంధీ, నెహ్రూ ఆచార్యకృపాలని తదితర పెద్దలతో పరిచయం ఏర్పడింది. తదుపరి సోషలిస్టు నాయకుల సమావేశానికి వెళ్ళారు. 1941 ఫిబ్రవరిలో కాంతం సహధర్మచారిణిగా కళ్యాణమైంది. ఆమెకూడా భర్త అడుగుజాడల్లో నడిచే వారు కావడం తన అదృష్టమనేవారు ఆయన. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942లో ఆగష్టు 2వ తేదీన తిలక్‌ను అరెస్టు చేసి బళ్ళారిలోని ఆలిపూర్ జైలులో ఉంచారు. తదనంతరం 1943లో బొల్గాంలో న్యావా విద్య పూర్తి చేశారు. సంపూర్ణ స్వాతంత్ర్యదినోత్సవానికి నడుంకట్టినందుకు తిలక్‌ను 1943 జనవరి 26వ తేదీన విజయనగరం సబ్-జైలులోకి నెట్టారు. 20 నిమిషాలు లాఠీచార్జి తనప జరిగినా చలించలేదు. తిలక్ లోక్ సభ సభ్యులుగా ఉన్నప్పుడు ఈమాన్‌రైతుల పక్షాన నిలబగి ఉద్యమించి ఈమాన్ విధానాన్ని దళారుల పద్ధతుల్ని ఖండించారు. 1954లో మరలా అక్టోబర్ 1వ తేదీన తిలక్‌ను బళ్ళారి జైలుకు తరలించారు. 18 రోజులు శిక్ష అనుభవించారు. తిలక్‌తో పాటు అతని భార్య కాంతంను కూడా అరెస్టు చేశారు. అయితే అప్పటికే పిల్లలున్న ఆ కుటుంబం వారిని కూడా జైలులోకి తీసుకెళ్ళారు. విజయనగరం సోషలిస్టు పార్టీ నగర కార్యదర్శిగా జయప్రకాష్నఆరాయణ తిలక్‌ను నియమించారు. 1948-49లో విశాఖ కార్యదర్శిగా1951 సోషలిస్టు పార్టీ కార్యదర్శిగాఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. 1952లో జరిగిన ఎన్నికల్లో విజయనగరం నుండి సోషలిష్టు పార్టీ తరపున పోటీ చేసి ఘన విజయం సాధించారు. ప్రతిపక్ష సభ్యునిగా 1952 నుండి 57వ రకు తనకంటూఒక స్థానం ఏర్పరుకున్నారు. తదుపరి రైల్వే కమిషన్ చైర్మన్‌గా ఉండి 6వేల 600 మందికి ఉద్యోగాలు కల్పించారు. తన కుమార్తె రైల్వే పరీక్షల్లో ఇంటర్వ్యూలో విఫలమైంది. ఆమెకు ఉద్యోగం దక్కలేదు. 1984లో స్వచ్ఛంద సంస్థను స్థాపించారు.

తూర్పుగోదావరిజిల్లా శంఖవరంలోని పెద్దమల్లాపురం గ్రామంలో 1985లో గిరిజనులకు అండగా నిలబడి 50 పక్కాకగృహాలను నిర్మింపజేసి వారి మధ్య సహజీవనం సాగించారు. 6 ఎఫ్ ఫార్మలాను అమలు చేసిన ఘనత వారికే దక్కుతుంది. అలాగే విజయనగరం బాబామెట్టలో వేంచేసియున్న హజరత్ ఖాదర్ బాబా వారి సన్నిధికి డాక్టర్ పి.వి.జిరాజు విచ్చేసినప్పుడు వారి ఆశీర్వాదం పొందిన పి.వి.జి.వారు 35 ఎకరాల భూమి రాయగా బాబావారు ఒద్దన్నారు. అయినా డాక్టర్ తిలక్ బాబా వారి పేరుమీద ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేయించారు. అది భావితరాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపిన తిలక్ మాటలు ఈ రోజు కార్యరూపం దాల్చాయి.

**మొదటి పేజీ తరువాయి**

## ఉగ్రవాదం, అతివాదాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలి

చర్చించనున్నారు. అంతేకాకుండా ఎస్‌సీఓ దేశాల మధ్య సరిహద్దు సమస్యలు సహా పలు అంశాల పరిష్కారంపై ఈ సదస్సులో చర్చించనున్నారు. చైనాకు బయల్దేరే ముందు మీడియాతో మాట్లాడిన మోదీ...గతేడాది ఎస్‌సీవోలో శాశ్వత సభ్యత్వం పొందడం సంతోషంగా ఉందన్నారు. ఎస్‌సీఓ దేశాలతో ఉన్న స్నేహబంధాన్ని భారత్ ఆస్వాదిస్తోందని తెలిపారు. ఉగ్రవాదం, వేర్పాటువాదాలకు వ్యతిరేకంగా ఎస్‌సీఓ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించేందుకు షాంఘై అజెండా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కింగ్‌డావో సదస్సులో జరిగే చర్చల అనంతరం ఎస్‌సీవో దేశాలతో భారత్ బంధం మరింత బలోపేతం అవుతుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలుగు రాష్ట్రాలకు హెచ్చరిక

దక్షిణ కోస్తా మీదుగా ఉత్తర కోస్తా వైపు విస్తరిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నుంచే ఉత్తర కోస్తా అంతటా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్నారు.

**వాయు'గ'ండం**

పశ్చిమ మధ్య బంగాళాఖాతం మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా మారి, ఆదివారానికి వాయుగుండగా మారే అవకాశాలున్నాయని తెలిపారు. ఇది బంగ్లాదేశ్ వద్ద తీరందాటవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.

**అలలు ఉధృతం**

వాయుగుండం నేపథ్యంలో సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, భారీ అలలు ఎగసిపడతాయని హెచ్చరించారు. సముద్రం నుంచి నైరుతి దిశగా బలమైన గాలులు వీస్తాయన్నారు.

**తెలంగాణలోనూ..:**

రుతుపవనాలు తెలంగాణలో సైతం విస్తరించాయని అధికారులు తెలిపారు. వీటి ప్రభావంతో ఈ నెల 14 వరకు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, కామారెడ్డి, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

## ముంబయిలో కుండపోత వర్షం

ఏర్పడుతోంది. మరోవైపు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా 32 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరో 3 విమానాలను రద్దు చేశారు. అటు లోకల్ రైళ్ల 10-15 నిమిషాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సెంట్రల్ రైల్వే తెలిపింది.

వర్షాల కారణంగా పరేల్ ప్రాంతంలో ఓ వాహనం బోల్తా పడింది. దీంతో పోలీసులు అప్రమత్తమై ప్రజలకు సూచనలు చేశారు. డ్రైవింగ్ చేసేప్పుడు జాగ్రత్తగా ఉండాలని.. అత్యవసరం అయితే తప్ప వీధుల్లోకి రాకూడదని స్పష్టం చేశారు. ముంబయిలో నేటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. మరోవైపు 2005 భారీ వర్షాల కంటే తీవ్రమైన పరిస్థితులు ఏర్పడే అవకాశముందని వాతావరణ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీంతో అధికారులు అప్రమత్తమై ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ముంబయి మున్సిపల్ శాఖలో పనిచేసే సీనియర్ అధికారులకు వారాంతపు సెలవులను రద్దు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచారు. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేశారు. జాతీయ విపత్తు నిర్వహణ బృందం, నేవీ అధికారులను అప్రమత్తం చేశారు. మరో రెండు రోజులు కూడా ముంబయిలో భారీ వర్షాలు కురిసే అవకాముందని వాతావరణ శాఖ తెలిపింది.

## 113 కేంద్రాల్లో టెట్ పరీక్ష

వెల్లడించారు. శనివారం ఆయన విశాఖలోని సర్క్యూట్ హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19 వరకు టెట్‌పరీక్ష జరుగుతుందని, రోజూ రెండు సెషన్లలో టెట్ నిర్వహించనున్నట్టు వెల్లడించారు. 3,97,957 మంది దరఖాస్తు చేసుకున్న ఈ పరీక్షను ఆన్‌లైన్‌లోనే నిర్వహించనున్నట్టు వివరించారు. 14,891 మంది ఆప్షన్లు పెట్టుకోలేదన్నారు. టెట్ నిర్వహణకు మొత్తం 113 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులోనూ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ పరీక్షకు హెల్ప్‌లైన్ నంబర్లు (9505619127, 9505780617, 9505853627) ఏర్పాటు చేసినట్టు వివరించారు. 2014లో తమ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 10 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామన్నారు. రెండోసారి డీఎస్సీ ద్వారా 10,351 పోస్టులను భర్తీ చేయబోతున్నామని స్పష్టంచేశారు. ఈ పరీక్షరాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ ఏడాది విద్య కోసం రూ.25,003 కోట్లు ఖర్చు చేశామని, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి అన్నారు.

## తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్ ప్రారంభం

సర్కారు వైద్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని చెప్పారు. తెరాస ప్రభుత్వ హయాంలో ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని.. దేశంలో ఎక్కడా లేని విధంగా ఐసీయూలు, ఎన్‌ఐసీయూలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కేటీఆర్ కిట్లు వచ్చాక ప్రభుత్వాస్పత్రుల్లో 40 నుంచి 50 శాతం ప్రసవాలు పెరిగాయని గుర్తుచేశారు. త్వరలో బస్తీ దవాఖానాలను 40కి పెంచుతామని ప్రకటించారు. భవిష్యత్‌లో ప్రతి 10 వేల మందికి ఒక బస్తీ దవాఖాన ఉండేట్లు చూస్తామని హామీ ఇచ్చారు.

డయాగ్నోస్టిక్ హబ్ ద్వారా అన్ని రకాల పరీక్షల రిపోర్టులు 24 గంటల్లో ఇచ్చేలా ఏర్పాటు చేసినట్లు కేటీఆర్ చెప్పారు.తెలంగాణ డయాగ్నోస్టిక్స్‌లో 3 షిఫ్ట్‌ల్లో సిబ్బంది సేవలు అందిస్తారని తెలిపారు. తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంట్రల్ హబ్ పేదప్రజలకు ఓ వరం అని పేర్కొన్నారు.

## ఆటోమేటిక్ ఫుడ్ వెండింగ్ మెషీన్..

మెషీన్ ద్వారా పొందవచ్చు. దీంతో పాటు శీతల పానీయాలు, కాఫీ, టీ, ఫ్రూట్ జ్యూస్ కూడా వచ్చే విధంగా ఐఆర్‌సీటీసీ ఏర్పాటు చేసింది. ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లోని మూడు బోగీల్లో ఈ మిని ప్యాంట్రీ కమ్ డైనింగ్‌ను ఏర్పాటు చేసింది. వ్యాపారాల నిమిత్తం ప్రయాణించే వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు దీన్ని తీసుకొచ్చారు. వెండింగ్ మెషీన్ వద్ద ఉండే ట్యాబ్లెట్ ద్వారా ప్రయాణికులు తమకు నచ్చిన ఆహారపదార్థాలను కొనుగోలు చేసుకోవచ్చు. ట్యాబ్లెట్‌తో తమకు కావాల్సిన పదార్థాలను ఎంపిక చేసుకొని వాటికి సరిపడా నగదు చెల్లిస్తే వెంటనే మెషీన్ ద్వారా తినుబండారాల ప్యాకెట్లు బయటకు వస్తాయి. కాఫీ, టీ కూడా అదే విధంగా ఆప్షన్లు ఎంపిక చేసుకుని నగదు చెల్లిస్తే ప్రయాణికులకు లభిస్తాయి. ప్రస్తుతం నగదు చెల్లింపు ద్వారా మాత్రమే దీన్ని నిర్వహిస్తున్నారు. త్వరలోనే నగదు రహిత చెల్లింపులు జరిగేలా ఏర్పాటు చేస్తామని ఐఆర్‌సీటీసీ వెల్లడించింది.

హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్ రైలులోని ఏసీ-3టైర్ బోగీల్లో ఆటోమేటిక్ వెండింగ్ మెషీన్ ఉంది. కానీ అందులో నుంచి ప్రయాణికులు కేవలం శీతల పానీయాలు మాత్రమే పొందగలరు. ఇప్పుడు ప్రవేశపెట్టిన దాంట్లో తినుబండారాలు, కాఫీ, టీ, జ్యూస్ కూడా లభ్యమయ్యేలా ఏర్పాటు చేశారు.

## పవన్ కల్యాణ్‌పై పరువునష్టం దావా వేస్తా!

నియోజకవర్గంలో తనపై చేసిన ఆరోపణలు చాలా బాధ కలిగించాయని అన్నారు. పవన్ కల్యాణ్ పోరాట యాత్ర పేరుతో ఉత్తరాంధ్ర జిల్లాలలో తన రాజకీయ లబ్ధికోసమే పర్యటనలు చేస్తున్నారని, ఈ పర్యటనలలో పవన్ కల్యాణ్ సినిమా యాక్టర్‌గా యువతలో గుర్తింపు ఉన్న తనను చూసేందుకు వస్తున్న యువతపై పవన్ తప్పుడు ప్రచారం తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆయన అన్నారు. టీడీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందించడంతో పాటు తన హయాంలో ఎలమంచిలి నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో సుమారు89 కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ ఆన్‌లైన్ ద్వారా చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా పూర్తి కాని ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ జాప్యంపై పవన్ తనను విమర్శించడం హాస్యాస్పదం అన్నారు. నిర్మాణ సమయంలో కోర్టు వివాదం ఉన్నందున ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి స్థానిక ఆర్ అండ్ బి మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంతో సమస్యను పరిష్కరించి 80 శాతం నిర్మాణం పూర్తి చేశామన్నారు. మిగిలిన 20 శాతం త్వరితగతిన పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ముఖ్యంగా జన్మభూమి కమిటీలు అవినీతికి పాల్పడుతున్నాయన్న పవన్ ఆరోపణలపై పంచకర్ల మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌లకు అనుబంధగా ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా చేరవేయడంలో జన్మభూమి కమిటీలు పని చేస్తున్నాయని అన్నారు. చేతివృత్తులలో రాష్ట్రంలోనే ప్రత్యేకతను సంతరించుకున్న ఏటికొప్పాకను అన్ని విధాలా అభివృద్ధి పరచానని అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంగా ప్రభుత్వభివృద్ధిని పొగడ్తలతో ముంచెత్తిన పవన్ ఒక్కసారిగా ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తగదన్నారు. పవన్ వ్యాఖ్యలను 15 రోజుల్లోగా ఆధారాలతో చితినిరూపించాలని డిమాండ్ చేశారు. నిరూపించలేని పక్షంలో క్షమాపణ చెప్పాలన్నారు. లేని పక్షంలో పవన్‌పై పరువు నష్టం దావా వేస్తానని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు హెచ్చరించారు.

## సాగునీటిపై జగన్‌కు అవగాహన లేదు

నేతలు అనుభవిస్తున్నారన్నారు. పులిచింతల నీళ్లు ఎక్కడకు వెళ్తున్నాయో జగన్‌కు తెలియదని, రాష్ట్ర ప్రతిపక్ష నేతకు ప్రశ్నించే తత్వమే లేదని, అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడాల్సిన వ్యక్తి రోడ్లపై తిరుగుతూ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. అవినీతిలో కూరుకుపోయిన జగన్‌కు అంతా అవినీతే కనిపిస్తోందని ఉమ అన్నారు. నాలుగేళ్లలో నీటి పారుదల ప్రాజెక్టుల పూర్తికి ప్రభుత్వం 54 వేల కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకే ప్రతిపక్ష పార్టీలు ఫ్యాక్ట్ షీట్ విడుదల చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు 2 మీటర్ల మేర పెరిగాయని, రాష్ట్ర సగటు 12.80 మీటర్ల పైకి వచ్చిందని, తద్వారా రూ. 400 కోట్ల విద్యుత్ ఆదా అయ్యిందన్నారు. రాయలసీమలో 6 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. ప్రస్తుతం జలాశయాల్లో 237 టీఎంసీల నీరు నిల్వ ఉందని, జూన్ 18 తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించి డయా ఫ్రామ్ వాల్‌ను జాతికి అంకితం చేస్తారన్నారు.

# నేడే ఇఫ్తార్ విందు

- వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహణ
- పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్. ఫారూఖీ



విశాఖపట్నంః పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని వైసీపీ తరుపున ఈ నెల 10వ తేదీ సాయంత్రం ఇఫ్తార్ విందు, ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫారూఖీ తెలిపారు. మద్దిలపాలెంలో గల పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎంవీపీ రైతుబజార్ ప్రక్కన గల వుడా మైదానంలో ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి పార్టీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతా రన్నారన్నారు. అదేవిధంగా పార్టీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ్‌ప్రసాద్, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షుడు తైనాల విజయ్‌కుమార్‌లతో పాటు నియోజకవర్గాల సమన్వయకర్తలు, ముఖ్య నాయకులు హాజరవుతారని ఫారూఖీ తెలిపారు.

విశాఖలోని అన్ని మసీదులకు చెందిన ముస్లీం మత పెద్దలతో సహా సుమారు ఐదు వేల మంది ఈ ఇఫ్తార్ విందు, ఆత్మీయ కలయికలో పాల్గొంటారని చెప్పారు. పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజుల పాటు ముస్లీంలంతా ఉపవాసం ఉండటం ఆచారమన్నారు. ఈ రంజన్ మాసంలో ఉదయం 4 గంటల ముందు సహార్యం చేస్తామని, సూర్యస్తమయం తరువాత ఇఫ్తార్ చేయడం ఆనవాయితీ అని తెలిపారు. బీదవారి ఆకలి తెలుసుకోవడం కోసం ఇస్లాం మతంలో ఈ ఆచారం ఉందన్నారు. అదేవిధంగా ముస్లీంలు వారి ఆదాయంలో రెండు శాతం తీసి ఈ రంజాన్ మాసంలో బీదవారికి పంచిపెట్టడం జరుగుతుందన్నారు. మైనార్టీలు, ముస్లింల పట్ల వై.యస్. రాజశేఖర్ రెడ్డి ప్రత్యేకమైన అభిమానం చూపి, వారి అభివ ృద్ధికి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆయన బాటలోనే వారి తనయుడు వైసీపీ అధినేత జగన్ కూడా ముస్లీంలు, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు.

ఈకార్యక్రమంలో అనుబంధ సంఘాలు అద్యక్షుడు బర్కత్ఆలి, షరీఫ, శివరామకృష్ణ, నాయుకులు కే .వి బాబా, సబీర, షఫీ, జుబేర్, ఫజుల్ రేహమాను, అజామ్ఆలీ , సౌకత్ ఆలీ, తదితరులు పాల్గొన్నారు.

# కొండల్లో సాహసయాత్ర



విశాఖపట్నంః అనంతగిరి కొండల్లో సాహస యాత్రకు ఎన్.ఎ.డి.కి చెందిన సివిలియన్ మహిళ ఉద్యోగినులు శనివారం ఉదయం బయలుదేరి వెళ్లారు. యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్ఏఐ) విశాఖ జిల్లా శాఖ (వీడీయూ) నిర్వహించిన ఈ సాహస యాత్రలో 24 మంది మహిళలు పాల్గొన్నారు. ఎన్.ఎ.డి. జనరల్ మేనేజర్ దివాకర్ జయంత్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ మేనేజర్ ఎం.లక్ష్మణ్ సింగ్, సివిలియన్ ఆఫీసర్ బి.కె.సెన్ పాల్గొన్నారు.

ప్రోగ్రాం డైరక్టర్‌గా వీడీయూ కార్యదర్శి ఎం.డి. ఇబ్రహీం, కో డైరక్టర్‌గా నిర్వాహక కార్యదర్శి వర్మ రాజు వ్యవహరిస్తున్నారు. అనంతగిరి వద్ద ట్రెక్కింగ్ నిర్వహిండంతోపాటు సాహస యాత్రలో మెలుకువలపై ఈ బృందానికి తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని వీడీయూ అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు తెలిపారు.

# సేవలోనే ఆనందం



విశాఖపట్నంః సేవల్లోనే ఆనందం ఉందని నగర కాంగ్రెస్ శక్తి సంఘటన్ అధ్యక్షులు కె గోపాల్‌రెడ్డి అన్నారు. రంజాన్ నెల సందర్భంగా పేద ముస్లిం మహిళలకు శనివారం 31వ వార్డులో గోపాల్‌రెడ్డి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు ఆచరించే ఉపవాస దీక్ష వ్రతం నెల రోజులు చేయడం అత్యంత పవిత్రమైందని అన్నారు. పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై జాతీయతకు, సంస్కృతి వికాసానికి దోహదపడుతుందని అన్నారు. ఈ నెలలోనే దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భవించడం అద్భుతమని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ అని పేర్కొన్నారు. ఆధ్యాత్మికత చింతన ద్వారా మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని అన్నారు. పర్వదినాలలో ప్రజలకు సేవలు అందించడంలో ఎంతో ఆనందం కలుగుతుందని చెప్పారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసి తద్వారా కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు బి మధుర, భురాని, స్థానిక ముస్లిం యువకులు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# 10,525 కేజీల గంజాయి దహనం



రావికమతంః రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ లక్ష్మినరసింహ, ఎన్‌పోర్సుమెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో చోడవరం ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో పట్టుబడ్డ 10,525 కేజీల గంజాయిని, 18.90కేజీల నల్లమందును దహనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ లక్ష్మినరసింహ మాట్లాడుతూ 1996 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పేరుకుపోయిన గంజాయిని దహనం చేసేందుకు అనుమతి లభించిందన్నారు. దీనిలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి పంట రవాణా నిర్మూలనకు చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎక్సైజ్‌శాఖ సిఐ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# తాగునీటి బోర్లకు మరమ్మతులు చేయాలి

యలమంచిలి రూరల్ః మండలంలోని పలు గ్రామాల్లోని కాలునీల్లో తాగునీటి బోర్లు పని చేయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వేసవి కాలం ముగియనున్నా వర్షాలు ఇంకా కురవనున్నందున తాగునీటి కోసం వ్యవసాయ బావులపైనే ఆధారపడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బోర్లను బాగు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితంలేదని వారు తెలిపారు.

# డ్రోన్ కెమెరాలు వాడితే కఠిన చర్యలు



విశాఖపట్నం : నగరంలో ద్వారాకనగర్ జోన్ పోలీసులు నగర పోలీస్ కమిషనేర్ టి యోగానంద్ ఆదేశాలు మేరకు ఫొటో గ్రాఫర్స్ , వీడియో గ్రాపర్స్ కు కౌన్సిలింగ్ నిర్వహించారు. నగరంలో డ్రోన్ కెమెరాలు ఎగరవేయడానికి ఎవరికి అనుమతి లేదని స్పష్టం చేశారు.

విశాఖపట్నం ఫొటోగ్రాఫర్స్ విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దాదాపు 40 మందికి ద్వారకా పోలీస్ష్టేషన్ నందు ఎఱ రాంబాబు , ఎస్సై రామారావు డోన్ అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో డ్రోన్ నిషేధం పై సభ్యులకు వివరించారు. విశాఖపట్నం సిటీ లో డ్రోన్ వినియోగించకూడని ఒకవేళ వాడిన అది చట్ట రీత్యా నేరం అని పేర్కొన్నారు. ఒకవేళ వినియోగించాల్సి వస్తే ఎయిర్పోర్ట్ అథారిటీ పర్మిషన్ తీసుకోవాలని సూచించారు. కౌన్సిలింగ్ కార్యక్రమంలో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ లోకేష్ కుమార్ ,మల్ల రాజు బాబా రెడ్డి జయ శ్రీనివాస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

**ఎన్‌టిఆర్ సేవా సమితి వైద్య శిబిరంలో గీతం వైద్యుల సూచన**

**1500 మందికి వైద్య సేవలు**



విశాఖపట్నం : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు తాగే నీటిని వర్షా కాలంలో కాచి చల్లార్చిన మీదటే ఉపయోగించాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైద్య సిబ్బంది సూచించారు. ఎన్‌టిఆర్ సేవా సమితి, ఎమ్‌పిఎమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగర వ్యాప్తంగా గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలలో భాగంగా శనివారం స్థానిక 14వ వార్డులోని స్వామి వివేకానంద కళ్యాణ మండపంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిమ్‌సర్ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్థిక సమస్యలతో వైద్యం చేయించుకోలేక అనారోగ్యంతో జీవితాన్ని గడుపుతున్న వారి కోసం ఎమ్‌పిఎమ్ ట్రస్ట్ ద్వారా డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి సౌజన్యంతో నగర వ్యాప్తంగా అన్ని వార్డులలోను వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ వైద్య సేవలు ద్వారా ఇప్పటివరకు 30 వేల మందికి పైగా నగర ప్రజలు ప్రయోజనం పొందారని తెలిపారు.

కాగా శనివారం జరిగిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. దాదాపు రెండు వేల మందికి పైగా స్థానికులు వైద్య సేవలను పొందినట్లు ఎన్‌టిఆర్ సేవా సమితి, ఎమ్‌పిఎమ్ ట్రస్ట్ సభ్యులు వెల్లడించారు. వైద్య శిబిరానికి సహకరించిన గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల దంత పరీక్షలు, సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, మధుమేహ వ్యాధి పరీక్షలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరీక్షలు, మహిళా శిశు ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక నాయకులు, 14వ వార్డు ప్రెసిడెంట్ జి.మురళీకృష్ణారెడ్డి, ఆళ్ల శ్రీనివాసు, ట్రస్టు సభ్యులు పి.వి.రామారెడ్డి, అత్తిలి శంకరరావు, స్వాతి ప్రమోటర్స్ కృష్ణారెడ్డి, దువ్వారపు రామారావు, అన్నెపు నాని తదితరులు పాల్గొన్నారు.



మాజీ పార్లమెంటు సభ్యుడు మరియు స్వాతంత్ర్య సమరయోధుడు కె. సుబ్రహ్మణ్య తిలక్ భౌతిక కాయాన్ని శనివారం ఉదయం వారి స్వగృహంలో సందర్శించి రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, తెలుగుశక్తి కన్వీనర్ బి.వి. రామ్ నివాళులర్పించారు.

# మనమూ ప్రకృతిలో భాగమే

- ఆంధ్రా యూనవర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.నాగేశ్వరరావు



విశాఖపట్నం : మనమూ ప్రకృతిలో భాగమే అనే ఆలోచనతో, ప్రకృతి వనరులను పరిరక్షించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆంధ్రా యూనవర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం ఆయన పర్యావరణ మార్గదర్శి వైశాఖి సంస్థ పెంచుతున్న "మన కూరగాయల తోట" విత్తన క్షేత్రాన్ని పరిశీలించిన అనంతరం, సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎస్ విజయకుమార్‌తో మాట్లాడారు. గడిచిన రెండు సంవత్సరాలుగా నగరంలో ప్రజలంతా పర్యావరణ హితంగా జీవించేందుకు పర్యావరణ మార్గదర్శి వైశాఖి నిర్వహిస్తున్న కార్యక్రమాలు అందరిని ఆకట్టుకునే విధంగా ఉంటున్నాయని అన్నారు.

విజయకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని తడి చెత్తను ఎరువుగా తయారు చేయడం, ఆ ఎరువుతో కూరగాయలు ఎలా పండించాలో తెలియజేస్తూ మేం కార్యక్రమాలు ప్రారంభించిన తర్వాత ఏడాదిలో 8,200 మంది విశాఖనగరంలో తమ ఇళ్ళ వద్ద కూరగాయలు పండిస్తున్నారని అన్నారు. దానికి నాగేశ్వరరావు మాట్లాడుతూ చెత్తను ఎరువుగా చేస్తున్నారన్న విషయం చాలా గొప్పదని, ఈ విధానాలను ఆంధ్రా యూనివర్సిటీలో పెద్దఎత్తున నిర్వహిస్తామన్నారు. యూనివర్సిటీలోని అన్ని డిపార్ట్‌మెంట్‌లలోనూ సమావేశాలు నిర్వహించి ప్రతి ఒక్కరూ కూరగాయలు పెంచేలా, చెత్తను ఎరువుగా తయారు చేసుకునేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కొన్ని ప్రాంతాల్లో విభిన్న ప్రాంతాల వారు వచ్చి చూసి నేర్చుకునేందుకు కూరగాయల క్షేత్రాలను ఏర్పాటు చేయడానికి తాను కృషి చేస్తామన్నారు. చెత్తను ఎరువుగా తయారు చేస్తే ప్రతి కుటుంబానికీ నెలకు 300 రూపాయలు ఆదాయం వస్తాదంటే చాలా మంది ముందుకు వస్తారనీ, మన నగరం నుండి తడి చెత్త ఎక్కడికక్కడ ఎరువుగా మారడం, ప్లాస్టిక్ వ్యర్థాలు అమ్ముకోవడం జరిగితే చాలా సమస్యలు పరిష్కారమవుతాయన్నారు.

# బిఎస్సీ కోర్సులకు ఉజ్వల భవిష్యత్తు

## గీతం సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అరుణలక్ష్మి



సాగర్‌నగర్ : ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్ధులకు కొత్తగా ప్రారంభించిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిఎస్సీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు ఉందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అరుణలక్ష్మి తెలిపారు. గీతం సైన్స్ కోర్సుల ప్రవేశ పరీక్ష సందర్భంగా శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. దేశంలో సైన్స్ కు ప్రాధాన్యత పెరుగుతోందని రానున్న కాలంలో మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ సైన్స్ నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని రానున్న కాలంలో మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ సైన్స్ నిపుణులకు డిమాండ్ ఏర్పడగలదన్నారు. ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాలను దృష్టిలో ఉంచుకుని గీతం బిఎస్సీ కోర్సులకు రూపకల్పన చేశామన్నారు. లారెస్ ల్యాబ్ వంటి ఔషధ సంస్థలు ఎమ్మెస్సీ కెమిస్ట్రీ కోర్సులో చేరే విద్యార్థుల ఫీజును పూర్తిగా చెల్లించడానికి ముందుకు వచ్చాయని తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ద్వారా అందిస్తున్న యూజీ, పిజి కోర్సులను ఆమె వివరించారు.

కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు, విభాగాధిపతులు పాల్గొని తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేశారు. కాగా శనివారం జరిగిన గీతం సైన్స్ అడ్మిషన్ టెస్ట్‌కు దేశ వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. ఒక్క విశాఖ గీతం ప్రాంగణంలోనే దాదాపు వెయ్యి మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను పది రోజులలోగా ప్రకటిస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు.

# చంద్రన్నభీమా పరిహారం పంపిణీ



భీమునిపట్నం : తగరపువలస 10వవార్డులో మృతి చెందిన మాదాబత్తుల సత్యనారాయణ భార్య వెంకటలక్ష్మికి చంద్రన్నభీమా తక్షణ సహాయంక్రింద రూ.5వేలు రూపాయిలు తగరపువలస తెదేపా అధ్యక్షులు కొప్పలరమేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సి.ఎం చంద్రబాబు పేద,బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసారని తెలిపారు. చంద్రన్నభీమా పరిహారం క్రింద చని పోయిన వారి కుటుంబాలకు ఈవిధంగా సహాయం ఏ ప్రభుత్వం ఇవ్వలేదని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పల కృష్ణ, మాదాబత్తుల త్రినాథ్, కోసూరి రాంబాబు, భీమా మిత్ర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**సమగ్ర నిర్వహణ కాంట్రాక్టు**

టెండరు ప్రకటన సంఖ్య VSKP-ELECTG-18-19-WC-5, తేదీ. 06.06.2018

పని పేరు: విశాఖపట్నం కోచింగ్ మెయింటెనెన్స్ డిపో వద్ద ఒక సంవత్సరం కాలంనకు EOG పవర్ కార్లు యొక్క ఆపరేషన్ & మ్యానింగ్ కలుపుకుని పవర్ కార్లు యొక్క డిజి సెట్లుతోపాటు వాటి యాక్సిసరీస్ యొక్క సమగ్ర నిర్వహణ కాంట్రాక్టు.

టెండరు విలువ: ₹ 67,86,531/-, బయానా: ₹ 1,35,740/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,000/-, పని పూర్తి చేయు కాలం: 1 సంవత్సరం.

టెండరు ముగింపు తేది మరియు సమయం: 06.07.2018న 1330 గంటలు వరకు,

టెండర్లు తెరచు తేది సమయం సమయం: 06.07.2018న 1530 గంటలకు.

టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in పైన జారీ చేయబడిన సవరణలు కొరకు టెండరు దారులు వెబ్‌సైట్ గమనిస్తుండగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G) వాల్తేరు

PR-141/J/18-19

## ముగిసిన జ్ఞానధార కార్యక్రమం



నర్సీపట్నం: నర్సీపట్నం మండలం వేములపూడిలో జ్ఞానధార ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గన్న ఎంపిపి సుకల రమణమ్మ మాట్లాడుతూ అనేక మంది నిపుణులైన ఉపాధ్యాయులు ఈ పదమూడు రోజులు ఎంతో ఉపయోక్తమైన జ్ఞానాన్ని అందించడం జరిగిందన్నార. ఈ జ్ఞానాన్ని ఇంకా అందిం చేందుకు మరికొన్ని రోజులు అందిస్తే బాగుండేదని అభిప్రాయ పడ్డారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సాయిశైలజ, మాజీ సర్పంచ్ బోళెం నర్సింహమూర్తి, జెడ్పీటీసీ చదలవాడ సువర్ణలత, ఉపాధ్యాయులు కిట్టుమాస్టారు, కేజిబివి ప్రత్యేకాధికారి భవానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యాధులు సోకకుండా మలాథియన్ పిచికారీ

రోలుగుంట: గిరిజన ప్రాంతాల్లో మలేరియా,డెంగ్యూ సోకకుండా మలాథియన్ పిచికారీ చేస్తున్నట్లు బుచ్చెంపేట పిహెచ్సి వైద్యాధికారి గంజారి బాపిరాజు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మొదటి విడతలో లోసింగి, కొత్తలోసింగి, పెదగరువు, అర్ల, గుర్రాలబైల, గంగవరం, పనసలపాడులో ఇంటింటికి వెళ్లి దోమల నివారణ మందు పిచికారీ చేస్తున్నామన్నారు. ప్రస్తుతం పడుతున్న వర్షాలకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఆయనతో పాటు సిబ్బంది రమణ, ఎంపిహెచ్ఒ.హరి ఉన్నారు.

## ఫించన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ శనివారం లబ్దిదారులకు ఫించన్లు పంపిణీ చేసారు. శంకరం రేబాక, గోపాలపురం, అగ్రహారం గ్రామాల్లో ఆయన వీటిని అందజేశారు. అలాగే, 30 లక్షలతో శంఖరం లే అవుట్ వద్ద, సామాజిక భవనాన్ని శంకుస్దాపన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 10, 15 చొప్పున ఉండే ఫించన్లను 2 నండి 3 వందల వరకు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. అభ్యర్ధనల మేరకు నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ఫించన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అనకాపల్లి అభివృద్ధికి అడిగిందే తడవుగా, నిధులు సంక్షేమ పధకాలు పంపిణీ చేయడం పట్ల హర్షం ప్రకటించారు. ముందుగా, టీడీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, నడిపిల్లి గణేష్ స్దానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి



నాతవరం: పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుని విధిస్తున్న టాక్స్ రద్దు చేయాలని, జివస్టీ పరిధిలోకి పెట్రోల్, డీజిల్‌ను తీసుకురావాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, సిపిఎం పార్టీలు మండల కమిటీ ఆధ్వర్యంలో తాండవ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. వెంటనే వీటిని తగ్గించాలన్నారు. సిపిఐ, సిపిఎకం మండల కార్యదర్శి డి.అజయ్‌బాబు, అడిగర్ల రాజు మాట్లాడుతూ పెరిగిన ధరలు తగ్గిచేంత వరకు ప్రజలు ఐక్యంగా ఉండి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు ఎం.రాజు, శ్రీసిద్ది వినాయక ఆటో యూనియన్ నాయకులు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెంచిన డిజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని ధర్నా




నర్సీపట్నం: పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో ధర్నా నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్లో పెట్రో ఉత్పత్తులు రేట్లు తగ్గినా మన దేశంలో రాష్ట్రంలో పన్నుల భారం మేపి పెంచేస్తున్నారన్నారు. పక్క దేశంలో పక్క రాష్ట్రాలలో పెట్రో ఖర్చులు తక్కువగా ఉన్నా మనకు మాత్రం పన్నుల రూపంలో ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సంవత్సరానికి పారిశ్రామికవేత్తలకు రూ.6లక్షల కోట్లు పన్ను రాయితీలు చేస్తున్న ప్రభుత్వం సామాన్యులపై పన్నుల రూపంలో బారులు మేపుతున్నాయన్నారు. వెంటనే పెంచిన ధరలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు, నర్సీపట్నం మండల కార్యదర్శి పెదబుజ్జి, శ్రీరామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్.రాజుబాబు, గురుబాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణీంద్ర, సిపిఎం నర్సీపట్నం మండల నాయకులు ఎల్.గౌరి, కెవి.సూర్యప్రభ, నక్కా సత్తిబాబు, ప్రసన్న, మహిళా మండలి సూర్యవతి, సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

## రేపు బ్రాండిక్స్‌కు సినీనటుడు విశాల్ రాక

**అచ్యుతాపురం: రేపు ( ఈనెల 11న) సినిమా హీరో, నడిగార్ సంగం జనరల్ సెక్రటరీ విశాల్ బ్రాండిక్స్‌ను సందర్శించడానికి వస్తున్నట్లు బ్రాండిక్స్ ఇండియా పార్టనర్ దొరైస్వామి శనివారం తెలిపారు.**

**స్థానిక దివ్యాంగుల పాఠశాలలో బ్రాండిక్స్ 15 లక్షల రూపాయలతో నిర్మించిన టాయిలెట్స్‌ను విశాల్ ప్రారంభిస్తారన్నారు. బ్రాండిక్స్‌ను సందర్శించి బ్రాండిక్స్‌లో పని చేస్తున్న ఉద్యో గులతో మాట్లాడతారన్నారు.**




## అభాగ్యులను ఆదుకోవాలి



భీమునిపట్నం : ప్రతీ ఒక్కరూ అభాగ్యులను ఆదుకునే మనస్తత్వం కలిగి ఉండాలని వి కేర్ యు సంస్థ కోఆర్డినేటర్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం తగరపువలసకు చెందిన పాన్ షాపు యజమాని గౌరి కుమార్తె కె. సాత్విక పుట్టినరోజు సందర్భంగా దీపాల్ భవన్ వికలాంగులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా సాత్విక తల్లిదండ్రులకు ముందుగా కృతజ్ఞతలు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరి ఇంట్లో అయినా ఏదో శుభకార్యం జరుగుతున్నపుడు అందులో కొంత అనాధులకు ఇస్తే వారికి తృప్తి కలుగుతుందనీ, అనాధులకు ఆకలి తీరుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ మనకు ఉన్నదానిలో కొంత భాగం ఈవిధంగా సహాయం చేస్తే భగవంతుడు కూడా మనల్ని మెచ్చుకుంటారని చెప్పారు. సాత్విక తల్లి గౌరి మాట్లాడుతూ అనాధులకు సహాయం చేసిన వారి కన్నా వారిని చేరదీస్తే మరీ గొప్పతనమని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సభ్యులు రాంబాబు, వెంకటలక్ష్మి,అవినాష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఇఫ్తార్ విందు



అనకాపల్లి : పవిత్ర రంజన్ సందర్భంగా అనకాపల్లి నియోజవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు పట్టణంలోని రావుగోపాలరావు కళాక్షేత్రంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడమైంది. జిల్లా మైనర్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే బాబర్, ఏర్పాటు చేయడమైందని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్‌కే బాబర్, దావూద్ ఆలీ, పయాజ్ ఆలీలు తెలిపారు.

ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్దానిక శాసన సభ్యులు పీలా గోవింద సత్యనారాయణ హాజరై రంజాన్ తోఫాను ఆయన చేతులుమీదుగా పంపిణీ చేస్తారన్నారు.

రంజాన్ తోఫాను అందుకునే ముస్లిం సోదరులంతా వైట్ రేషన్ కార్డును తీసుకుని ఈ కార్యక్రమానకి నియోజక వర్గంలో గల ముస్లిం సోదరులందరూ పాల్గొని ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని బాబర్ దావూద్ ఆలీ పయాజ్ తెలిపారు.

## జన్మదినరోజున నిరసన దీక్ష అనకాపల్లి ఎంపీ



అనకాపల్లి : ఈనెల 12 న తన పుట్టిన రోజును నిరసన దీక్షగా మార్చి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనకాపల్లి నెహ్రుచౌక్ జంక్షన్‌లో ఆందో ళన కార్యక్రమం చేపడతానని, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు ప్రకటించారు. కేంద్రం, రాష్టానికి చేసిన అన్యాయానికి మోసానికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు ఈ దీక్ష చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎన్ని కల నుండి జరిగిన పరిణామాలను ప్రజలకు వివరిస్తానని ప్రకటించారు. ఈ కార్య క్రమంలో కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## డిఎంహెచ్ఓగా డాక్టర్ విజయలక్ష్మి

విజయనగరం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ కె.విజయలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ప్రస్తుతం విశాఖ జిల్లా నర్సీపట్నంలో డెప్యూటీ డిఎంహెచ్ఓగా పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు రానున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డిఎంహెచ్ఓ కె.వరవెంకటరావును తిరిగి ఆయన పాత స్థానమైన తూర్పుగోదావరి జిల్లా జగ్గంపేటకు బదిలీ చేశారు.

వరవెంకటరావు డిఎంహెచ్ఓగా కనీసం నాలుగు నెలలు కూడా జిల్లాలో పనిచేయలేదు. ఇంతలోనే అతనికి బదిలీ కావడం వెనుక విజయలక్ష్మి నియామకం వెనుక రాజకీయం చోటు చేసుకుందన్న విమర్శలు వినవస్తున్నాయి. విజయలక్ష్మి నేడో రేపో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## డా॥ శోభారాజు భక్తి సంకీర్తన సేవలు ప్రశంసనీయం

**- తాళ్లపాకస్వామి హరినారాయణాచార్యులు**

**- భక్తిని పంచిన అన్నమాచార్య భావనా వాహిని 18వ వార్షికోత్సవ సాంస్కృతిక వైభవోత్సవం**



విశాఖపట్నం : అన్నమయ్య పదకోకిల పద్మశ్రీ డాక్టర్ శోభారాజ్ స్థాపించిన అన్నమాచార్య భావనా వాహిని విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో రామ్‌నగర్ మెయిన్ రోడ్డులో గల శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహించిన అన్నమాచార్య భావనా వాహిని 18వ వార్షికోత్సవాన్ని 'సాంస్కృతిక వైభవోత్సవం' పేరిట అత్యంత వైభవంగా నిర్వహించినాము. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాళ్లపాక వంశీయులు 12వ తరం శ్రీమాన్ తాళ్లపాక హరినారాయణాచార్యస్వామి హాజరై జ్యోతిని వెలిగించి సాంస్కృతిక వైభవోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం తాళ్లపాక స్వామి హరినారాయణాచార్యులు భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ డా॥ శోభారాజు అత్యంత భక్తిశ్రద్ధలతో అన్నమాచార్య సంకీర్తన ప్రాచుర్యం కొరకు స్థాపించిన అన్నమాచార్య భావనావాహిని విశాఖ నగర శాఖ 18 వసంతాలు పూర్తి చేసుకోవడం కోసం నగర శాఖ ప్రతినిధుల నిస్వార్థ సేవకు నిదర్శనమన్నారు. డా॥ శోభారాజు అన్నమాచార్య సంకీర్తనలు మధురంగా ఆలపించి వెంకటేశ్వర స్వామి వారి యొక్క పరిపూర్ణ కటాక్షాన్ని పొందడమే గాకుండా వేలాదిమంది భక్తుల హృదయాలలో మధుర గాయమణిగా డా॥ శోభారాజు గొప్ప ఖ్యాతిని పొందారని తెలిపారు.

ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో అన్నమాచార్య సంకీర్తన లను గానం చేసి శ్రీ శ్రీనివాసుని కటాక్షాన్ని పొందాలన్నారు. అన్నమాచార్య భావన వాహిని విశాఖ నగర శాఖ చేపడుతున్న సంకీర్తన సేవలను కొని యాడారు. వీరితోపాటు ఎ.బి.వి. నగర శాఖ వైస్ చైర్మన్ ఎ.ఎస్.ఎన్.ప్రసాద్, కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్.మూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ప్రోగ్రాం కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభా కార్యక్రమం అనంతరం శ్రీ విష్ణు సహస్రనామ సంకీర్తన సత్సంగం సభ్యులు (నావెల్ డాక్‌యార్డు) వారిచే సామూహికంగా నిర్వహించిన శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం వేదపఠనంలా కొనసాగింది. తదుపరి డా॥ పి.వి.ఎస్.లక్ష్మి శ్రీనివాస్ సారథ్యంలో సప్తగిరి సంకీర్తనాగానం మరియు అన్నమాచార్య సంకీర్తనలు వీణావాదనం భక్తులను అలరించడమే కాకుండా ఆద్యాంతం భక్తిని పంచింది.

ఈ కార్యక్రమంలో సంస్థ వైస్ చైర్మన్ ఎ.ఎస్.ఎన్.ప్రసాద్, కో-ఆర్డినేటర్ ఎ.పి.ఎస్.మూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ప్రోగ్రాం కన్వీనర్ ఎం.వి.రాజశేఖర్, కో-కన్వీనర్స్ ఆచార్య ఆర్.మురళీకృష్ణ, డి.సోమయాజులు, జి. ఉదయభాస్కరరావు, ఎ.అన్నపూర్ణ, శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం మేనేజర్ పవన్ కుమార్ ఆచార్య, విశాఖ నగరానికి చెందిన ప్రముఖులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసినవారందరికీ తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## మౌనం వీడిన పీలా



అనకాపల్లి : అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవింద సత్య నారా యణ మౌనం వీడారు. శుక్రవారం నెహ్రుచౌక్ జంక్షన్‌లో జరిగిన నవనిర్మాణ దిక్ష ముగింపు సమావేశంలో తనపై వస్తున్న విమర్సలకు సూటిగా, సమాధానం చెప్పారు. వస్తున్న విమర్సలను ఉద్దేశిస్తూ వారి విజ్ఞతకే వదిలేస్తున్నానంటూనే చురకలు అంటించారు. ప్రతి పక్షాలు అన్ని ఏకమై, బిజిలి బంద్, అలాగే రైతు సమాఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలలో పీలాను అవినీతి పరుడుగా చిత్రీ కరిస్తూ విమర్సలు చేయడం జరిగింది. కమీషన్ల లక్ష్యంగా ఎమ్మెల్యే పనిచేస్తున్నారని మామూళు ఇస్తే, ఎటువంటి పనైనా చేస్తారని మాజీ మంత్రి దాడి వీరభద్రరావు చేసిన విమర్సలను పరోక్షంగా ప్రస్తావించారు. తన తండ్రి ఇచ్చిన ఆస్తి తనకు సరిపోతుందని, అలాగే, తనకు తన తండ్రి చెప్పినట్లు ఎంత ఎదిగిన అంత ఒదిగి ఉండే నైజం అలవాటు చేసుకున్నానని, ఎవరిపైనా ఎదురిదాడికి దిగేది లేదని తన పని తాను చేసుకుపోతానని ప్రకటించారు. ఎన్ని అవం తరాలు ఎదురైనా, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని రానున్న ఎన్నికల నాటికి, తెరిపిస్తానని, అందుకు అవసరమైన చర్యలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని ప్రకటించారు. అలాగే అగనంపూడి వద్ద, ఆన కట్ట నిర్మాణం చేసి తీరు తానని తెలిపారు. తనకు ప్రజల సంక్షేమమే ధ్యేయమని ఎవరిదగ్గర ముడుపులు తీసుకోవాలని అవసరం లేదని ప్రకటించారు. ఇప్పటికే తుమ్మపాల రైతులకు రెండు కోట్ల రూపాయలు, మంజూరు చేయించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. మరిన్ని నిధులు తీసుకురావడం జరుగుతుందన్నారు. అలా విపక్ష నేతల విమర్సలకు ఇదే వేదికగా పలు సమాదానాలు చెప్పారు. ఏది ఏమైన నవనిర్మాణ దీక్షలో చేసిన అభివృద్దిని ఏకరువు పెట్టడమే కాకుండా విమర్సల సైతం సమాధానాలు చెప్పి, కార్య కర్తలలో, అభిమానులలో ప్రజలలో నెలకొన్న గంధర గోళాలకు, తెరదించారు.

## ఇళ్ల స్థలాల పేరుతో సొమ్ములు వసూలు చేసిన సొసైటీపై చర్య తీసుకోవాలి

**మర్రిపాలెంలో ఎక్స్ సర్వీస్ మెన్ మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ కార్యలయం వద్ద మాజీ సైనికుల నిరసన**



కంచరపాలెం : ప్రభుత్వ భూమిని చూపి గత ఎనిమిదేళ్లుగా తమకు మోసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మర్రిపాలెం ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ఎక్స్ సర్వీస్ మెన్ మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ కార్యలయం వద్ద మాజీ సైనికులు నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత ఎనిమిదేళ్లుగా ప్రభుత్వ స్థలం చూపి ఒకొక్కరి వద్ద 2 లక్షలకు పైగ వసూలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సొసైటీ సభ్యులకు ఎన్నిసార్లు ప్రశ్నించిన ప్రయోజనం లేకపోవటంతో ఆందోళనకు దిగామన్నారు. ఇదిలా ఉండగా అనందపురం మండలం దబ్బందలో స్థలం సిద్ధంగా ఉందని సొసైటీ పాలకవర్గం చెబుతుంటే... అదసలు రెవెన్యూదని, ఎవరికీ కేటాయించలేదని రెవెన్యూవర్గాలు స్పష్టం చేస్తున్నాయి. మాజీ సైనికుల ఎక్స్ సర్వీస్‌మెన్ మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లో సుమారుగా సభ్యులు 1600 మంది ఉన్నారు. ఇళ్ల స్థలాల కోసం డబ్బు కట్టింది: 1056 మంది. ఒక్కొక్కరు రూ. 2 లక్షల నుంచి రూ. 2.40 లక్షల వరకు చెల్లించామని బాదితులు పేర్కొంటున్నారు. ఇప్పటికైన మాజీ సైనికుల ఎక్స్ సర్వీస్‌మెన్ మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ పాలకవర్గం సభ్యులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాదిత మాజీ సైనికులు కోరుతున్నారు.

# బీచ్ క్లీనింగ్‌లో ఆకాష్ విద్యార్థులు

## చదువుతో పాటు సామాజిక బాధ్యత కూడా అవసరం..
## ఏయు వీసీ ప్రొఫెసరు నాగేశ్వర్రావు...



విశాఖపట్నం: విశాఖలోని ఆకాష్ విద్యాసంస్థల విద్యార్థులు సామాజిక బాధ్యతలో భాగంగా ఆర్కే బీచ్‌లో పరిశుభ్రతా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఏడాది నీట్, జెఇఇ మెయిన్స్‌లో అధిక ర్యాంకులు సాధించిన దశలో యాజమాన్యంతో పాటు విద్యార్థులు ఈ బీచ్ క్లీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర అవసరం అన్న నినాదంతో విద్యార్థులు బీచ్‌లో వ్యర్థాలను తొలగించారు. ఆర్కే బీచ్ వైఎంసీఎ నుంచి కుర్సురా సబ్ మెరైన్ వరకు విద్యార్థులు వ్యర్థాలను తొలగించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ.. ప్లాస్లిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. అంతకు ముందు ఈ కార్యక్రమాన్ని ఆంధ్రా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసరు నాగేశ్వర్రావు ప్రారంభించారు. మెరుగైన విద్యను అందించడంతో పాటు సామాజిక బాద్యతను పెంపొందిస్తున్న ఆకాష్ యాజమాన్యాన్ని అభినందించారు. ముఖ్యంగా అభివృద్ది చెందుతున్న భారత్‌లో పర్యావరణ పరిక్షణ కీలకంగా మారిందన్నారు. ఈ విషయాన్ని యువత గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకాష్ విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్వీఎస్. మూర్తి, బ్రాంచి మేనేజర్లు భాను ప్రసాద్.. వై. ప్రసాద్.. శివ తదితరులు పాల్గొన్నారు

# సహకార ఎన్నికలు నిలిపివేత

యానాం : యానాం కోపరేటివ్ స్టోర్స్ ఎన్నికలకు సంబంధించి సభ్యత నమోదుపై వెళ్ళిన ఫిర్యాదులే ఎన్నికల ప్రక్రియ నిలిపివేతకు కారణం అయినట్లు తెలుస్తుంది. ఈ నెల 15, 22 తేదీలలో జరగవలసిన ఎన్నికలకు పుదుచ్చేరి సొసైటీల రిజిస్ట్రర్ తాజాగా బ్రేక్ వేశారు. ఎన్నికల ప్రక్రియను ఎక్కడికక్కడ నిలిపివేసి యధాతద పరిస్థితి కొనసాగించాలని సూచిస్తూ గురువారం రాత్రి ఆదేశాలు జారీచేశారు. 528 మంది సభ్యులు ఉన్న పబ్లిక్ సర్వీస్ కోపరేటివ్ సొసైటీ ఎన్నికల నామినేషన్ దాఖలు గురువారం జరిగింది. 7 డైరెక్టర్ల కార్యవర్గానికి 19 మంది నామినేషన్లు వేశారని ఎన్నికల నిర్వాహకుడు కోన వెంకటరావు తెలిపారు.

ఇందులో ఇద్దరు ఎస్సీ, మిగిలిన అభ్యర్థులు జనరల్ పోస్టులకు నామి నేషన్ వేయగా శుక్రవారం జరగవలసిన నామి నేషన్ల పరిశీలన నిలిపివేయాలని రిజిస్ట్రార్ ఆర్. స్మిత ఆదేశాలు జారీచేశారు. ఈ నెల 22న జరగవలసిన కో పరేటివ్ స్టోర్స్ సొసైటీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. 1958లో వైసిఎస్‌గా ప్రారం భం కాగా గత నెల వరకు ఇందులో కేవలం 528 సభ్యులే ఉన్నారు. ఎన్నికలు జరుగుతాయని నిర్ధారణ కావడంతో యానాంలోని ప్రధాన రాజకీయ పార్టీలు అయిన కాంగ్రెస్, ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీల మద్ధతుదారులు సభ్యుత్వల నమోదు చేసుకోవడం జరిగింది. నోటిఫికేషన్ వారం ముందు 3010 మంది సభ్యత్వం తీసు కోగా ఆఖరి నిమిషం వరకు జరిగిన ఈ అతి నమోదు సజావుగా జరగవలసిన ఎన్నికల ప్రక్రి యకు బ్రేకు వేసింది. యధాతిధి స్థితిని కొనసాగించమని కోరిన రిజిస్ట్రార్ ఆర్. స్మిత్ కొన్ని అంశాలపై సమాదానం ఇవ్వాలని ఆర్‌సిఎస్ అడ్మినిస్ట్రేటర్ లంకా విద్యాసాగర్‌కు సూచించారు. ఆర్‌సిఎస్ ఆదేశాలతో ప్రస్తుత ఎన్నికల ప్రక్రియను ఆపివేసినట్లు తెలిపారు.

# తెలుగుదేశం కార్యకర్తల సమావేశం



అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారము ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల.సుబ్బారావు ఆదేశాల మేరకు శనివారము టౌన్ టిడిపి అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు ఆద్వర్యంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ముందుగా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వత.సురేష్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు తలపెట్టిన నవ నిర్మాణ దీక్షను దిగ్విజయం చేసినందుకు,మరలా మన రాష్టం అభివృద్ధి చెందాలంటే మరలా మనమంతా టిడిపిని గెలిపించాలన్నారు. కావున ప్రతీ కార్యకర్త ఇప్పటినంచే కష్టపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మిడి.సత్తిబాబు, రాజాల.చిట్టిబాబు, బలువు.రాంబాబు, పలివెల.సతీష్, మడ్డు.వీరబాబు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# జిప్‌మేర్ వైద్య వృత్తికి కీర్తన ఎంపిక

యానాం : పుదుచ్చేరి జవహర్‌లాల్ నెహ్రూ ఇనిస్ట్యూట్ ఆఫ్ పోస్టు గ్రాడ్యూట్ మెడికల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ (జిప్‌మేర్) వైద్య వృత్తి కోర్సుల ప్రవేశానికి శ్రీసాయి జూనియర్ కళాశాల విద్యార్థిని ఎ. కీర్తన ఎస్సీ కేటగిరి నుండి స్టేట్ లేవల్‌లో 4వ ర్యాంకు సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎం. లోవరాజు తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో వైద్య వృత్తి కోర్సులలో ప్రవేశానికి జరిగిన పరీక్షలలో ఈ ఘనత సాధించిందన్నారు. ఇంతటి అత్యున్నత ఘనతను కనబర్చి కళాశాలకు ఎనలేని కీర్తిని సాధించిన కీర్తనను కళాశాల చైర్మన్ నల్లం నాగబాబు, డైరెక్టర్ ఎన్. రాము, అధ్యాపక బృందం అభినందించినట్లు తెలిపారు.

# 16న కవితా సంపుటి ఆవిష్కరణ

యానాం : అభ్యుదయ కవి చెల్లి సురేంద్రదేవ్ వ్రాసిన 'నడిచే దారిలో' కవితా సంపుటిని కవి సంధ్యా స్ఫూర్తి సాహితీ సమఖ్య ఆధ్వర్యంలో ఈ నెల 16న ఆవిష్కరించనున్నట్లు కవిసంధ్యా అధ్యక్షుడు, సహిత్యా అకాడమి సలహా సంఘ సభ్యుడు డాక్టర్ కె. సంజీవరావు (శిఖామణి) తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుతో పాటు గుంటూరు లక్ష్మీ నరసయ్య, డాక్టర్ ప్రసాద్ మూర్తి, డాక్టర్ సీతారాం, డాక్టర్ యాకుబ్ వంటి పలువురు సాహితీ ప్రముఖులు హాజరవుతున్నారన్నారు.

# నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళము



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి తూ.గో.జిల్లా తుని మండలం యస్.అన్నవరం గ్రామానికి చెందిద లక్కోజు.శాంతకుమారి రూ.1,00,000/ విరాళమును ఎసి ఈరంకి.జగన్నాధరావు అందజేశారు. దీనిపై వచ్చు వడ్డీతో ప్రతీ సంవత్సరం ఆశ్వయుజ బహుళ నవమి రోజున లక్కోజు. బ్రహ్మానందరావు పేరున అన్నదానం జరిపించాలని కోరారు.

# పెట్రోల్ పెంపుపై ఆందోళన



కొయ్యూరు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలపై భారం మోపుతూ విచ్చలవిడిగా పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచుతున్నారని సిపిఐ నాయకులు మండల కేంద్రంలో శనివారం రాస్తారోకో ధర్నా కొద్ది సేపు తలపెట్టారు. సిపిఐ మండల కార్యదర్శి ఇరువాడ దేముడు, సిపిఐ మండల నాయకులు గోకిరి చిన్నారావులు ఈసందర్భంగా మాట్లాడుతూ రోజు రోజుకి పెట్రోల్, డీజిల్ ధరలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచడం వల్ల ప్రతీ ఒక్క నిత్యావసర వస్తువులు ధరలు పెరుగుతున్నాయని కేంద్రం అన్యాయంగా ప్రభుత్వాన్ని పాలిస్తున్నారని ద్వజమెత్తారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని సభలు పెడుతూ దుర్వినియోగం చేస్తున్నారని రైతులకు విత్తనాలు సరిపడా సరఫరా చేయాలన్నారు. 100రోజులు ఎన్ఆర్ఇజిఎస్ పనులు చేస్తున్న కూలీలకు తక్షణమే పూర్తి చెల్లింపులు చేయాలన్నారు.

# జిల్లా వైద్యఆరోగ్యాధికారిగా రమేష్ కిషోర్



కాకినాడ : జిల్లా వైద్యఆరోగ్యాధికారిగా డా.రమేష్ కిషోర్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిఎంఅండ్ హెచ్‌వోగా డా.కె చంద్రయ్య పనితీరు సక్రమంగా లేకపోవడంతో తిరిగి చింతూరు ఏరియా ఆసుపత్రికి బదిలీ చేసారు. దీంతో ప్రభుత్వం ఇన్ చార్జిడి ఎం అండ్ హెచ్ఓగా డిస్ట్రిక్ట్ ఆస్పిటల్ సర్వీసెస్‌గా పనిచేస్తున్న డా. రమేష్ కిషోర్ ను ఇన్‌చార్జి డిఎంఅండ్ హెచ్ఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఓపెన్ స్కూల్ ఫలితాల్లో జిల్లాకు 6వ స్థానం

కాకినాడ : ఓపెన్ స్కూల్ ఫలితాలలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా 6వ స్థానంలో నిలిచిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ అబ్రహం పేర్కొన్నారు. పదోతరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలలో జిల్లా వ్యాప్తంగా పదోతరగతి పరీక్షలకు 7,591 మంది హాజరుకాగా 6,463 మందిజిల్లా వ్యాప్తంగా (85.14)శాతం ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్మీడియట్‌లో 9164 మంది విద్యార్థులకు 7,006 మంది (67.09)శాతం ఉత్తీర్ణులయ్యారు. పదవ తరగతి రీ కౌంటింగ్‌కు ఫీజు రూ.100, రీ వెరిఫికేషన్‌కు సంబంధించి ఫీజు మరియు కాపీ నకలుకు రూ.వెయ్యి చెల్లించి ఎపీ ఆన్‌లైన్ ద్వారా చెల్లించి ఈనెల 20లోగా రీ కౌంటింగ్ చేయించుకోవచ్చన్నారు.

జూలైలో 11నుంచి అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు: జూలై 11 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం తెలిపారు. ఈ పరీక్షలకు హాజరగు అభ్యర్థులు అపరాధ రుసుం లేకుండా పదోతరగతి అభ్యర్థులు సబ్జెక్టుకు రూ.100 చొప్పున,ఈ నెల 11 నుండి 16 వరకు చెల్లించాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్ అభ్యర్థులు సబ్జెక్టుకు రూ.150 చొప్పున సబ్జెక్టుకు రూ.25 రుసుముతో జూన్ 17వ వరకూ, రూ.50 అపరాధ రుసుంతో 19 వరకూ ఏపీ ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. ఏమైనా సందేశాలుంటే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని అబ్రహం తెలిపారు.

# పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలి



అచ్యుతాపురం: పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని సిపిఎం డివిజన్ కన్వీనర్ రొంగలి రాము డిమాండ్ చేశారు. శనివారం సిపియం అలిండియా కమిటీ పిలుపు మేరకు పెరిగిన గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన అచ్యుతాపురంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్య, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారం వేస్తున్నాయన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గినప్పటికీ గ్యాస్, పెట్రోల్, డిజిల్ ధరలు తగ్గించడం లేదన్నారు. చమురు ధరలు కన్నా ప్రభుత్వాలు పన్నులు యాభై శాతం అదనంగా వేస్తున్నారన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని లేదంటే ప్రజా ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రమణ, వెంకునాయుడ, శ్రీను, మురళి కాశి తదితరులు పాల్గొన్నారు

# న్యాయవాదుల సదస్సుకు విశాఖ న్యాయవాదులు

## బస్సు ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : అమరావతిలో జరగనున్న న్యాయవాదుల సదస్సుకు విశాఖ నుంచి న్యాయవాదులు బయలుదేరి వెళ్లారు. వీరికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ బస్సు ఏర్పాటుచేశారు. ఇది విశాఖ దక్షిణం, 27వ వార్డు సరస్వతీ పార్కు నుంచి ఉదయం 7 గంటలకు సీనియర్ టిడిపి నాయకులు కొల్లి రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదస్సులో న్యాయవాదులకు ఇల్లు, ఆరోగ్యకార్డులతో పాటు పలు అంశాలపై చర్చించనున్నారని న్యాయవాదులు తెలిపారు. న్యాయవాదులు ఎ.వి.రమణ, ఎస్. సత్యకుమార్, పార్థసారధి, వేణు సుబ్రమణ్యం, రాజశేఖర్, కె. అప్పలనాయుడు సదస్సుకు వెళ్లిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు అధ్యక్షుడు బంటూపల్లి సూర్యనారాయణ తదితర పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజమే అభివృద్ధికి సోపానం







కాకినాడ : ఆరోగ్యవంత మైన సమాజమే అభివృద్ధికి సోపానమని...అందుకే రాష్ట్ర ప్రభుత్వం మహిళలు, చిన్నారుల పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ కొరకు ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తోందని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.శనివారం కాకినాడ డెయిరీ ఫారం సెంటర్ సమీపంలో రూ.52 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన కానినాడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కార్యాలయాన్ని ఎమ్యెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే వనమాడి,శాసన మండలి సభ్యులు చిక్కాల రామచంద్రరావు, విశిష్ట అతిధిగా కాకినాడ నగర మేయర్ సుంకర పావని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణ కొరకు రాష్ట ప్రభుత్వం ఈ బృహత్తర పథకాలను అమలు చేస్తున్నా అంగన్ వాడీ కేంద్రాలు పలు చోట్ల అద్దె భవనాల్లో ..అరకొర వసతులతో నడుస్తున్నాయని,నగరంలో నిర్వహిస్తున్న 184 అంగన్ వాడీ కేంద్రాలకు స్వంత భవన వసతి కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. నగరంలో ప్రభుత్వ స్థలాల కొరత ఉన్నందున, కార్పొరేషన్ పాఠశాల ప్రాగణాల్లో స్థలం అందుబాటులో ఉన్న చోట్ల అంగన్ వాడీ కేంద్రాల భవనాల నిర్మాణాన్ని చేపడతామన్నారు.అర్బన్ సిడిపిఓ నూతన భవనాన్ని సమకూర్చడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ,నూతన వసతులతో మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని కోరారు. నగరంలో అంగన్ వాడీ కేంద్రాలన్నింటినీ ఉత్తమ ప్రమాణాలతో ఆదర్శనీయంగా నిలపాలని ఐసిడిఎస్ అధికారులను,సిబ్బందిని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీల సౌకర్యార్థం 50 సోఫా సెట్‌లు అందజేసిన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అధికారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఎమ్మెల్సీ చిక్కాల రామ చంద్రరావు మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆరోగ్యం ,సమానహక్కుల కొరకు స్వర్గీయ సందమూరి తారక రామారావు చేసిన కృషిని, డ్వాక్రా సంఘాల ఏర్పాటు ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగించి ,అన్ని సంక్షేమాలలో మహిళలకే పెద్దపీట వేస్తున్నారన్నారు.అలాగే మహిళలు, పిల్లల ఆరోగ్య రక్షణ, పోషణ కొరకు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబికిట్లు, బాలామృతం, గోరుముద్దలు వంటి ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాలను అంకిత భావంతో అమలు చేస్తూ అంగన్ వాడీ కార్యకర్తలకు నిధుల సమస్య ఉన్నా వేతనాలను ప్రభుత్వం పెంచిందన్నారు. అనంతరం నగర మేయర్ సుంకర పావని మాట్లాడుతూ కాకినాడ అర్బన్ సిడిపిఓ కార్యాలయానికి స్వంత భవనం చేకూరడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసారు. ఎమ్యెల్యే వనమాడి వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. బననంలో పైభాగం,ప్రహరీ గోడ నిర్మాణానికి తన వంతు సహాయసహకారాలు అందిస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కాలా బిఎస్ఎస్ సత్తిబాబు,ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరుక్టర్ సీతామహాలక్ష్మి, ఎస్‌బిఐ ఏజిఎం రామ్మోహనరావు నగర కమీషనర్ సత్యవేణి, సమాచార శాఖ డిడి,యం.ప్రాన్సిస్, సిడిపిఓ పంతం సావిత్రి, అర్బన్‌తాహశీల్ధారు బాలసుబ్రహ్మణ్యం,కార్పొరేటర్లు గద్దెపల్లి దానమ్మ దాసు,నల్లబిల్లి సుజాత, మాకినీడి శేషుకుమారి, ఎస్.లక్ష్మీ ప్రసన్న,బంగారు సత్యవతి ,నాగ సూర్యదీపిక,వాసిరెడ్డి రాంబాబు,చోడిపల్లి సత్యప్రసాద్,వమ్మిబాలజీ తెదేపా నగర అధ్యక్షుడు సుంకర తిరుమల కుమార్ ,ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన జ్ఞానధార

కొయ్యూరు: విద్యాభ్యాసంలో వెనుకబడిన విద్యార్థులకు విద్యా ప్రమాణంలో ముందుకు తీసుకువెళ్లటానికి జ్ఞానధార అని ఎంఇఓ బోడంనాయుడు అన్నారు. శనివారం జ్ఞానధార కార్యక్రమం ముగింపు శిక్షణ రోజు స్థానిక కేజిబివి పాఠశాలలో గత నెల 28 నుండి జూన్ 9 వరకు 13 రోజులు పాటు ఉపాధ్యాయులు శిక్షణ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కేజిబివి స్పెషల్ అధికారి శ్రీలక్ష్మి, పిఎస్ టీచర్, రవికుమార్, తెలుగు బాబురావు, ఇంగ్లీషు, బెంజినాయుడు, ఎన్ఎస్.కుమారి తదితరులకు ఎంఇఓ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కేజిబివి ఉపాధ్యాయులు స్వప్నకుమారి, వరలక్ష్మి, శ్రీలక్ష్మి, ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## మహేష్ మంచి మనసు...

# రైతు బంధు చెక్ వాపస్



అన్నదాతలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మక రైతు బంధు పథకం ప్రారంభించిన విషయం తెలిసిందే. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ పథకం కింద ఒక్కో రైతుకు ఏడాదికి ఎకరానికి రూ. 8 వేల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తున్నారు. అయితే.. ఈ పథకంలో భాగంగా కొంతమంది సినీ ప్రముఖులు, సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, బడా పారిశ్రామికవేత్తలకు కూడా చెక్కులు అందాయి. ధనవంతులు, పెట్టుబడి సాయం అవసరం లేనివారు చెక్కులు తిరిగిస్తే.. ఆ మొత్తాన్ని రైతు సంక్షేమం కోసం వినియోగిస్తామని కేసీఆర్ పిలుపిచ్చారు. ఈ పిలుపునకు చాలా మంది స్పందిస్తున్నారు.

తాజాగా రైతుబంధు పథకం కింద వచ్చిన చెక్కులను సినీనటుడు మహేశ్ బాబు ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేశారు. బంజారాహిల్స్‌లోని మహేశ్ నివాసంలో ఆయన సతీమణి నమ్రత.. మహేశ్వరం వ్యవసాయాధికారి కోటేశ్వర్ రెడ్డి, వీఆర్వో మహేశ్‌కు చెక్కులు తిరిగి ఇచ్చేశారు. ఇదేవిధంగా నిర్మాత యలమంచలి రవి శంకర్, ప్రముఖ గాయకుడు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం కూడా తమకు వచ్చిన చెక్కులను తిరిగి ఇచ్చేశారు.

మహేశ్వరం మండలంలోని నాగారం పరిధిలో మహేశ్ బాబుకు 39.2 గుంటలు, నమ్రత శిరోద్కర్ పేరుతో 1.20 ఎకరాల భూమి ఉంది. నిర్మాత రవిశంకర్‌కు 2 ఎకరాల భూమి ఉంది. శుక్రవారం నమ్రత శిరోద్కర్, రవిశంకర్‌కు వ్యవసాయాధికారి కోటేశ్వర్ రెడ్డి వారికి రూ. 16 వేల విలువైన చెక్కులు అందజేయగా.. సదరు చెక్కులను వారు ప్రభుత్వానికి తిరిగి అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ.. రైతుబంధు పథకం పేద రైతులకు బాగా ఉపయోగపడే పథకమని ప్రశంసించారు. రైతుకు రూ. 5 లక్షల బీమా పథకం కూడా చరిత్రాత్మకమైందని కొడియాడారు.

షాబాద్ మండలం సోలిపేటలో ప్రముఖ గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు 5 ఎకరాల 37 గుంటల భూమి ఉంది. ఈ భూమికి రైతుబంధు పథకం కింద రూ. 23,700ల చెక్కు వచ్చింది. బాలసుబ్రహ్మణ్యం ఈ చెక్కులను తిరిగి రెవెన్యూ అధికారులకు అందజేశారు. సిటీ నటుడు తనికెళ్ల భరణి కూడా తనకు వచ్చిన రైతుబంధు చెక్కును తిరిగి అధికారులకు అందజేసిన విషయం తెలిసిందే.

# ఖైనీ గుట్కా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



కంచరపాలెం : ఖైనీ గుట్కా తరలిస్తున్న వ్యక్తిని కంచరపాలెం పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు కంచరపాలెం పోలీసు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.

అల్లిపురం వద్ద నివాసముంటున్న సంతోష్ (39) శనివారం జ్ఞానాపురం రైల్వే స్టేషన్ వద్ద ట్రైన్ నుండి ఖైనీ గుట్కా దింపుతున్న సమయంలో సంతోష్ ను అదుపులోకి తీసుకున్నామన్నారు. కాగా అతడి వద్ద ఐదు బ్యాగులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కేసుని కంచరపాలెం ఎస్ఐ సూర్య నారాయణ దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీకి రాజధాని లేకుండా చేశారు

**- నాలుగేళ్లలో టీడీపీ సర్కార్ 4లక్షల కోట్ల అవినీతి**

**- వాసిరెడ్డి పద్మ**



హైదరాబాద్ : ఏపీ ప్రజలకు రాజధాని లేకుండా పోయిందని, కనీసం ఉమ్మడి రాజధాని కూడా లేకుండా చేశారని వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ అన్నారు. నాలుగేళ్లలో నాలుగు లక్షల కోట్ల అవినీతికి టీడీపీ సర్కార్ పాల్పడిందని ఆమె ఆరోపించారు. గత నాలుగేళ్ల పాలనలో ఏపీ సర్కార్ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజలు చెప్పలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. హైదరాబాద్‌లోని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయంలో ఆమె శనివారం మీడియాతో మాట్లాడారు. ఏపీకి అస్థిత్వం లేకుండా అన్యాయం చేశారని విమర్శించారు.

గత ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానాలు చూస్తే ఆశ్చర్యమేస్తోందన్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి నెట్టేలా పాలన కొనసాగించారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలకు అభద్రతాభావం కల్పించిన చంద్రబాబును మళ్లీ ఎందుకు ఆశీర్వదించాలని ఏపీ సీఎంను వాసిరెడ్డి పద్మ ప్రశ్నించారు. ప్రజలకు అన్యాయం చేసిన మిమ్మల్ని ఎందుకు గెలిపించాలో రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చెప్పాలన్నారు.

# కౌన్సిలింగ్ ప్రక్రియతో జిల్లా పోలీసుశాఖలో భారీగా బదిలీలు



విజయనగరం : జిల్లా పోలీసుశాఖలో భారీగా బదిలీలు చోటు చేసుకున్నాయి. జిల్లా ఎస్పీ జి.పాలరాజు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం కౌన్సిలింగ్ నిర్వహించి, భారీగా బదిలీలకు శ్రీకారం చుట్టారు. ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మైదాన ప్రాంతాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసిన వారిని, ఏజన్సీ ప్రాంతాల్లో మూడు సంవత్సరాలుగా పూర్తి చేసిన పోలీసు సిబ్బందిని ఈ కౌన్సిలింగ్ ప్రక్రియకు జిల్లా ఎస్పీ ఆహ్వానించారు. బదిలీలకు అర్హత సాధించిన పోలీసు సిబ్బంది ఆరు మంది ఎఎస్ఐలు, 16 మందిహెచ్‌సిలు, 122 మంది కానిస్టేబుళ్లకు ఒక్కొక్కరిగా కౌన్సిలింగ్ పిలిచి, వారి సమస్యలు, అవసరాలు గురించి తెలుసుకొని, ఎంతో సంయమనంతో వ్యవహరించి, వారు కోరుకున్న స్థానానికి ఆయా పోలీసు స్టేషన్లలో ఏర్పడిన ఖాళీలను బట్టి బదిలీలు చేసారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో జిల్లా ఎస్పీ జి. పాలరాజుతో పాటు ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ అట్టాడ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ బదిలీలలో ఎటువంటి

### జిల్లా ఎస్పీ జి. పాలరాజు

సిఫార్సులకు, ప్రలోభాలకు స్థానం కల్పించకుండా, బదిలీల ప్రక్రియను జిల్లా ఎస్పీ జి. పాలరాజు ఎంతో పారదర్శకంగా నిర్వహించారు. అధిక శాతం పోలీసు సిబ్బంది తాము కోరుకున్న స్థానాలకు బదిలీ కావడం, బదిలీలను స్కూళ్ళు ప్రారంభానికి కంటే ముందుగా పూర్తి చేయడంతో తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, స్పెషల్ బ్రాంచ్ సిఐ వై.వి.శేషు, జి.రామకృష్ణ, ఎస్టీఎఫ్ ఆర్ఐ రామకృష్ణ, ఆఫీసు సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జూనియర్ సహాయకులు చాముండేశ్వరి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.వి.ఆర్.సింహాచలం (రామా), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**పోలీసు సిబ్బంది బదిలీల పట్ల సర్వత్రా సంతృప్తి వ్యక్తం :**

**జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.వి.ఆర్. సింహాచలం (రామా)**

జిల్లా పోలీసుశాఖలో బదిలీలకు ఎంతో సదృభవ వాతావరణంలో నిర్వహించి, పోలీసు సిబ్బంది సాధక బాధలు తెలుసుకొని, ఆయా పోలీసు స్టేషన్లలో ఏర్పడిన ఖాళీలను బట్టి, కోరుకున్న స్థానానికి జిల్లా ఎస్పీ జి. పాలరాజు బదిలీ చేయడం పట్ల పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు ఎం.వి.ఆర్. సింహాచలం (రామా) హర్షాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేసారు. క్రమశిక్షణకు మారు పేరు పోలీసుశాఖని, ఎంతో కష్టంతో విధులును ప్రతికూల పరిస్థితులు, వాతావరణంలో నిర్వహించాల్సి వస్తుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిబ్బంది తాను కోరుకున్న చోటుకు బదిలీ కానట్లుయితే ఇబ్బందికి గురికావల్సి వస్తుందన్నారు. అలా కాకుండా, జిల్లా ఎస్పీ ఎంతో సమయాన్ని వెచ్చించి, సిబ్బంది సాధక బాధల పట్ల సానుకూలంగా వ్యవహరించి, పోలీసు సిబ్బంది బదిలీలను సకాలంలో పూర్తి చేయడం పట్ల జిల్లా ఎస్పీ జి. పాలరాజు, ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

## *ఆగష్టు 15 నాటికి అభియాన్ యోజన పూర్తి: నోడల్ అధికారి దిశానిర్దేశం*

విజయనగరం: గ్రామ స్వరాజ్ అభియాన్ యోజన కింద కేంద్రం మంజూరుచేసిన వివిధ పథకాలు ఆగష్టు 15 నాటికి నూరుశాతం పూర్తిచేయాలని నీతి అయోగ్ డైరెక్టర్ మరియు జిల్లా నోడల్ అధికారి జానకి అన్నారు. శనివారం జెడ్పీ అతిధిగృహంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ పథకాన్ని 34 మండలాల్లో 651 గ్రామాల్లో అమలు చేస్తున్నామని అర్హులైన పేదలందరికీ గ్యాస్ కనక్షన్లు, ఇందధ్రనస్సు పథకంలో ఇమ్యూనైజేషన్, జన్‌ధన్ ఖాతాలు, ఇన్సూరెన్సు, ఫైబర్‌గ్రిడ్, ఎల్ఇడి లైట్ల పంపిణీ తదితర ఏడు కార్యక్రమాలు జిల్లాలో త్వరితగతిన అమలుచేయడంతో పాలు ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేపట్టాలని కోరారు.అన్నిమండలాల్లో ప్రత్యేక అధికాఉలు ఈ పనులపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. సమావేశంఓ జిల్లా కలక్టర్ హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ జిల్లాకు మంజూరు అయిన పథకాలపై ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షించడం జరుగుతున్నాదని జూలై నెలాఖరు నాటికి నూరుశాతం పనులు పూర్తిచేసేవిధంగా ర్యలు చేపట్టామని తెలిపారు.

ప్రతివారంలో ఒకకరోజు ప్రత్యేక సమావేశాలు నిర్వహిఊ్త సమీక్షిస్తున్నామని, సంబంధిత శాఖలు ప్రణాళికరూపొందించుకుని ముందుకు వెళు తున్నాయని తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఎ ప్రాజక్టు డైరక్టర్ కె.సుబ్బారావు, డ్వామా పి.డి. బి.రాజగోపాల్, సిఇఓ కె.విజయలక్ష్మి, డి.పి.ఓ సత్యన్నారాయణ, జిల్లాపౌరసరఫరాల అధికారి ఎన్.సుబ్బరాజు, వ్యవసాయ శాఖ జెడి. డి.లీలావతి, డి.ఇ.ఓ జి.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా భగవాన్‌ను నమ్మిన వారి జీవితం ఆనందమయం

విజయనగరం : అమ్మా భగవాన్‌ను నమ్మిన ప్రతీ ఒక్కరి జీవితం ఆనందమయమని శాసన మండలి సభ్యులు మరియు వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. విజయనగరం పట్టణంలోని రింగ్‌రోడ్డు కొత్తపేటలో వేంచేసియున్న స్వర్ణయుగ ధ్యాన మందిర్ అమ్మా భగవాన్ ఆలయాన్ని శనివారం దర్శించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శ్యామలా దాసాజీ ఆశీర్వాదం చేశారు. ఈసందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ తాను 2003 నుంచి అమ్మా భగవాన్‌ను ఆరాధిస్తున్నాని, ఎక్కడైతే ఆధ్యాత్మికత, సేవా తత్పరత ఉంటుందో ఆప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని అన్నారు.

ప్రస్తుత యాంత్రిక జీవితంలో కొంత సమయం దైవచింతనకు కేటాయించాలని అన్నారు.

# నవ నిర్మాణ దీక్షలో అనేకమంది అర్హులకు లబ్ధి

**-జిల్లా కలెక్టర్ డా.హరి జవహర్ లాల్**



విజయనగరం : ఈ నెల 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగిన నవ నిర్మాణ దీక్ష కార్యక్రమంలో భాగంగా అనేక మందికి లబ్ది చేకూర్చామని జిల్లా కలెక్టర్ డా.హరి జవహర్ లాల్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 920 గ్రామాలు, 149 మునిసిపల్ వార్డులలో నిర్వహించిన నవ నిర్మాణ దీక్షలో సుమారు 13 లక్షల మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారన్నారు. జిల్లాలో 2 లక్షల 54 వేల 252 మందికి పించన్లు పంపిణీ చేయటంతో పాటు 7 వెల 33 మందికి కొత్తగా పించన్లు మంజూరు చేయటం జరిగిందన్నారు. అదేవిధంగా 1233 మంది కుటుంబాలకు కొత్త రేసన్ కార్డులు, 2 వేల 278 మందికి గృహాలు మంజూరు చేయటం జరిగిందన్నారు. నవ నిర్మాణ దీక్షలో భాగంగా 428 ప్రారంభోత్సవాలు, 227 శంకుస్థాపనలు జరిగాయన్నారు. నవ నిర్మాణ దీక్ష సందర్భంగా అందిన 223 ఫిర్యాదులలో ఇప్పటివరకు 104 పరిష్కరించటం జరిగిందని మిగిలినవి పరిశీలనా దశలో ఉన్నవని వివరించారు.

**ముఖ్యమంత్రి హామీల అమలుకు చర్యలు:**

నవ నిర్మాణ దీక్షలో భాగంగా జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి ఎల్.కోట మండలం జమ్మాదేవి పేట గ్రామ సందర్శన, ఎస్.కోట లో బహిరంగ సభలో పాల్గొని కొన్ని హామీలు ఇచ్చారని, వాటి అమలుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. అందులో ప్రధానంగా శిధిలావస్థలో ఉన్న రామ కోవెల మరమ్మత్తులు, అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేసారని, గ్రామంలో సామాజిక భవనంపై మరో రెండస్తులు నిర్మించి సమావేశాలు, శుభ కార్యక్రమాలు నిర్వహించుకోవటానికి వీలుగా భవనాన్ని అభివృద్ధి చేయటానికి మరో రూ.50 లక్షలు, ఎస్.సి. కాలనీలో అంబేద్కర్ భవన నిర్మాణానికి రూ. 15 లక్షలు, గ్రామంలోని బిసి కాలనీలో సామాజిక భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేసారని తెలిపారు. ప్రాధమికోన్నత పాటశాలకు అసంపూర్తిగావున్న ప్రహరి గోడ నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేసి పనులను గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. అదేవిధంగా జమ్మాదేవిపేట ఎస్‌సి కాలనీ నుండి రంగాపురంనకు తారు రోడ్డు మంజూరు చేసారని, పోలియో వ్యాధితో బాధపడుతున్న స్వాతి అనే దివ్యంగురాలుకి రూ.2 లక్షలు ఆర్థిక సహాయం, ప్రమాదంలో కాలు పోగొట్టుకున్న బోను హేమ శంకరరావుకు కృత్రిమకాలు ఏర్పాటుకు రూ. 5 లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేసారు. జమ్మాదేవి పేటలో ఇంటింటి కొళాయిలు వేయించటానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. జామి మండలం అలమండలో 166 ఇళ్ళ నిర్మాణానికి, ఆదర్శ పాతశాల ఏర్పాటుకు, కొత్తవలస మండలం మంగలపాలెంలో ఫ్లోరైడ్ నీరు ఉన్నందున ఆర్.ఓ. ప్లాంట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశించారని కలెక్టర్ వివరించారు.

**మహా సంకల్పం విశేషాలు :**

జిల్లాలో ప్రస్తుతం ఉన్న తలసరి ఆదాయాన్ని 1 లక్ష 5 వేల నుంచి 1 లక్ష 15 వేలుకు తీసుకు వెళ్లి, జిల్లా స్థూల ఉత్పత్తిని రూ.25,955 కోట్లు నుండి ఈ ఏడాది రూ. 29,848 కోట్లుకు పెంచేందుకు వ్యవసాయ అనుబంధ రంగాలలో ఉత్పత్తి పెంచే కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ తెలిపారు. 30,000 పంట సంజీవిని నీటి కుంటలు, 3000 ఊట చెరువులు అభివృద్ధి చేసి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. జైకా పథకం ద్వారా 5 ప్రాజెక్టుల కాల్వలను ఆధునీకరించి 71వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించుటకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి 3,000 హెక్టార్ల నుండి 4,500 హెక్టార్లకు విస్తరించటానికి చర్యలు తీసుకున్నామన్నారు. అన్ని గ్రామ పంచాయాతీలలోనూ అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామన్నారు. 920 గ్రామ పంచాయతీలకు గాను 714 గ్రామ పంచాయతీలలో ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేసామని, మిగిలిన 206 గ్రామ పంచాయతీలలో ఈ ఏడాదే ఎల్ఇడి వీధి దీపాలు కల్పిస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లాను ఓడీఎఫ్‌గా ప్రకటించి అందరికీ ఆదర్శంగా నిలిచామని అదే స్ఫూర్తితో వాటిని వినియోగించటంలో ప్రజలను చైతన్య పరచి ఓడీఎఫ్ ప్లస్ సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 1,732 కిలోమీటర్ల సిమెంట్ రోడ్ నిర్మాణం లక్ష్యం కాగా ఇంతవరకు 1,069 కిలోమీటర్ల సిమెంట్ రోడ్‌ని నిర్మించామని, మిగిలినది ఈ ఏడాదే పూర్తి చేస్తామని చెప్పారు. రూ.1,074 కోట్ల ఖర్చుతో ఈ ఏడాది చివరినాటికి ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్లు అందించి తాగునీటి భద్రత కల్పిస్తామన్నారు. వనం-మనం కార్యక్రమంద్వారా ఒక కోటి 40 లక్షలు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తామన్నారు. అందరికీ గృహవసతి కల్పించడంలో భాగంగా వచ్చే సంక్రాంతి నాటికి 30,995 ఇళ్ల నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకున్నామన్నారు. రెవిన్యూ రికార్డులలోనున్న తప్పులను మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం ద్వారా సరిదిద్దుటకు చర్యలు చేపట్టామని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకుని బయో మెట్రిక్ హాజరు, ఈ-ఆఫీసు అమలు చేస్తున్నామన్నారు. నీతి అయోగ్చే గుర్తించబడిన దేశంలో అత్యంత వెనుకబడిన 115 జిల్లాలలో ఒకటైన విజయనగరం జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపి ముందువరస లోకి తీసుకు వస్తామన్నారు. జిల్లా ప్రగతిలో 11వ ర్యాంక్ నుండి ఒకటి, రెండు స్థానాలకు తీసుకువస్తామన్నారు. ఎదుగుదల లోపం, పౌష్టికాహార లేమి, బరువు లేమితో పుట్టిన పిల్లల ఉనికిని 2 శాతానికి మించకుండా, రక్త హీనతతో ఉన్న పిల్లల ఉనికిని 3 శాతానికి మించకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో గిరిజన ప్రాంతంలోనున్న 100 అత్యంత రిమోట్ గిరిజన గ్రామాలను గుర్తించి వాటికి కావలసిన రహదారులు, త్రాగు నీరు, మురుగునీటి కాల్వలను పూర్తి స్థాయి లో ఏర్పాటు చెయ్యాలని నిశ్చయించినట్లు కలెక్టర్ వివరించారు.

**ప్రజా సహకారంతోనే పట్టణ సుందరీకరణ:**

ప్రజలు సహకరిస్తే పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఇళ్ళల్లోని చెత్తను, కాలువలు, రోడ్లపై వేయకుండా నిర్దేశిత స్థలంలో ఉంచి ప్రతి రోజు మునిసిపల్ పారిశుధ్య కార్మికులకు అందచేయటం ద్వారా పట్టణంలో పరిశుభ్రత పెరుగుతుందన్నారు. అదేవిధంగా పశువుల యజమానులు పశువులను రోడ్ల మీదకు వదిలేయకుండా చూడాలని, బండ్ల మీద వ్యాపారం చేసేవారు, ఇతర వ్యాపారస్తులు సైతం చెత్త వేయటానికి ప్రత్యేక ఖాళీ డబ్బాలను వినియోగించాలని సూచించారు.

**పార్కుల అభివృద్ధికి చర్యలు:**

పట్టణంలో 40 పార్కులున్నప్పటికి, పది పార్కులు మాత్రమె బాగా ఉన్నాయని, మిగిలిన వాటిలో వుడా, మునిసిపాలిటి, గ్రీన్ కార్పోరేసన్లు అభివృద్ధి చేయటానికి ముందుకు వచ్చాయన్నారు. ప్రభుత్వ ఆస్తులు మన ఆస్తులుగా భావిన్చినప్పుడే అభివృద్ధి సాధ్యమని కలెక్టర్ హితభోద చేసారు.

# విజయభాను సంపాదకీయం

## ఆర్ఎస్సెస్ హిందూ ధర్మం

మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఆరెస్సెస్ శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బోధించిన ప్రజాస్వామిక విలువలు ఆ ఒక్క సంస్థనే కాదు, అన్ని రాజకీయపక్షాలతో సహా దేశ ప్రజలు సర్వదా మననం చేసుకోదగినవి. జాతీయతను, దేశభక్తిని నిర్వచించడంతోపాటు, లౌకికత్వం, బహుళత్వం మొదలైన విలువలను వివరించారు. లౌకికత్వం, సమ్మిళితత్వమే మన విశ్వాసం (మతం) అని స్పష్టంచేశారు. భారత జాతీయత అంటే ఒక భాష, ఒక మతం, ఒక జాతి మాత్రమే కాదు అని ఆయన స్పష్టం చేశారు. జాతీయతను మతం ప్రాతిపదికగా నిర్వచించే ప్రయత్నం చేస్తే, మన జాతీయతాభావం పలుచనై పోతుందని ఆయన హెచ్చరించారు. బహుళత్వం, సహనంలోనే భారతీయ ఆత్మ ఉంటుందని కూడా ఆరెస్సెస్ సమావేశంలో ఆయన నిస్సంకోచంగా చెప్పారు. నేను కండ్లు మూసుకొని భారత్‌ను స్వప్నిస్తే, కోటీ ముప్ఫై లక్షల మంది 122 భాషలు మాట్లాడటం, ఏడు ప్రధాన మతాలను ఆచరించడం, మూడు ప్రధాన మానవ జాతుల వారుండటం కాంచి అశ్చర్యచకితుడనవుతాను అంటూ ప్రణబ్ భారతీయ సమాజంలోని వైవిధ్యాన్ని ఆవిష్కరించారు. ప్రజానీకాన్ని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతులను చేసేందుకు హిందూ జాతీయవాదాన్ని ఆశ్రయించిన బాలగంగాధర్ తిలక్‌ను, లౌకిక ప్రజాస్వామిక విలువలతో కూడిన ఆధునిక భారతాన్ని ఆవిష్కరించడానికి స్వాతంత్ర్యోద్యమ సేనానిగా, తొలి ప్రధానిగా అహరహం తపించిన జవహర్‌లాల్ నెహ్రూను ఆయన ఏకధాటిగా ఉదహరించడంలో ఆయనలోని సుదీర్ఘ రాజకీయ అనుభవం ద్యోతకమవుతున్నది. భారతీయతలోని భిన్నత్వాన్ని బోధించడం ద్వారా ఆయన హిందు- హిందీ మాత్రమే భారత జాతీయత కాదని పరోక్షంగా ఆరెస్సెస్ శిక్షకులకు వివరించారు. భారతీయ సమాజం ఏకశిలా స్వరూపం కాదని బోధించారు. ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా రాజకీయాలకు అతీతులు, సార్వత్రిక ఆమోదం పొందవలసిన వ్యక్తి అయినప్పటికీ, ఆయన ఆరెస్సెస్ ఆహ్వానాన్ని ఆమోదించడం విమర్శలకు తావిచ్చింది. దశాబ్దాల పాటు కాంగ్రెస్ రాజకీయాల్లో ఉండి, కేంద్ర మం త్రిగా మరెవరూ చేపట్టనంతటి బాధ్యతలు నిర్వహించిన ప్రణబ్ ముఖర్జీ లౌకిక విలువలకు కట్టుబడిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రణబ్ వంటి సీనియర్ నాయకుడు ఆరెస్సెస్ శిక్షకుల సమావేశానికి హాజరుకావడం ఆయన అభిమానులకు జీర్ణించుకోలేని విషయం. ప్రణబ్ కుమార్తె, కాంగ్రెస్ నాయకురాలు శర్మిష్ఠ కూడా అభ్యంతరం చెప్పారు. కాంగ్రెస్, వామపక్షాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. ప్రణబ్ హాజరుకావడం వల్ల ఆరెస్సెస్‌కు ఆమోదనీయత వస్తుందనేది ఇందుకు ప్రధాన కారణమై ఉంటుంది. ఎన్ని విమర్శలు వచ్చినా ప్రణబ్ ముఖర్జీ ఆరెస్సెస్ సమావేశానికి వెళ్ళాలన్న అభిప్రాయాన్ని మార్చుకోలేదు. ఆయన ఎంతో తర్కించుకునే ఈ నిర్ణయానికి వచ్చి ఉం టారు. వెళ్ళి తాను చెప్పదలుచు కున్నది చెప్పాలని నిర్ణయించుకున్నారు. ఆరెస్సెస్ సమావేశానికి ప్రణ బ్ వంటి లౌకిక నాయకుడు హాజరు కావడాన్ని జీర్ణించుకోలేని వారు కూడా ఆయన ఆరెస్సెస్ శిక్షకులకు ఇచ్చిన ప్రబోధాన్ని ప్రశంసించడం విశేషం. ప్రణబ్ ఆరెస్సెస్ సమావేశానికి పోకపోవలసింది. కానీ ఆయన నుంచి ఆశించిన ప్రసంగమే వచ్చింది. అచ్చమైన జాతీయవాదం, రాజ్యాంగం పట్ల గౌరవం, బహుళ సమాజం, సమ్మిళిత సంస్కృతి గురించి చెప్పారు అని ఒక వామపక్ష నేత వ్యాఖ్యానించారు. ప్రణబ్ మాత్రమే కాదు, ఉన్నత స్థాయి వ్యక్తులు కొందరు ఒక స్థాయికి వచ్చిన తర్వాత పార్టీలు, భావజాలాల చట్రంలో ఇమడరు. ఆరెస్సెస్ సమావేశానికి ప్రణబ్ ముఖర్జీ హాజరుకావడం ఎంత వివాదాన్ని రగిలించినప్పటికీ, ప్రజాస్వామిక విలువలపై చర్చను ముందుకుతెచ్చింది. భిన్న భావజాలాల మధ్య సంభాషణ అవసరాన్ని దృఢంగా చెప్పింది. ప్రణబ్ ప్రవచించిన బహుళత్వం,లౌకికవాదం, భిన్నత్వం మొదలైన విలువలను ఆరెస్సెస్ స్వీకరిస్తుందా అని కాంగ్రెస్ పార్టీ కమ్యూనికేషన్స్ ఇన్‌చార్జి రణదీప్ సుర్జేవాలా దెప్పిపొడిచారు. అయితే తాము భిన్నమైన అభిప్రాయాలను గౌరవిస్తామనడం కూడా గమనార్హం. భారతీయులుగా, కాంగ్రెస్‌వారిగా మేం ప్రజాస్వామిక చర్చను విశ్వసిస్తాం. భిన్న భావజాలాల మధ్య సంభాషణ ఔన్నత్యాన్ని గుర్తిస్తాం. కానీ ప్రజాస్వామిక విధానంలో, స్వేచ్ఛా దృక్పథంతో, ఎదుటివారి అభిప్రాయాన్ని ఆమోదించగలమని, మారగలమని కోరుకున్నప్పుడే సంభాషణ సాధ్యమవుతుంది అని సుర్జేవాలా అభిప్రాయపడ్డారు. ప్రణబ్ సమక్షంలో ఆరెస్సెస్ అధినేత భగవత్ కూడా చర్చించుకోవలసిన అవసరాన్ని గుర్తించారు. అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. వాదాలు సాగతుండవచ్చు. కానీ మర్యాద పాటించాలె. ఒక లక్ష్యం కోసం ప్రజలు భిన్న మార్గాలు అనుసరించవచ్చు.

## అవయవదానం చాలా గొప్పది : స్పీకర్ కోడెల

గుంటూరు: అవయవదానం చాలా గొప్పదని ఏపీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఒకరి అవయవదానంతో 8 మందికి కొత్త జీవితం ప్రసాదించవచ్చని ఆయన పేర్కొన్నారు. గుంటూరు జిల్లా నాగవరంకు చెందిన ఆంజనేయులు అధిక రక్తపోటుతో బ్రెయిన్ డెడ్‌కు గురయ్యారు. దీంతో అతని కుటుంబసభ్యులు అవయవదానం చేయడానికి ముందుకు వచ్చారు.

ఈ విషయం తెలుసుకున్న స్పీకర్ కోడెల ఆస్పత్రికి వచ్చి ఆంజనేయులు కుటుంబ సభ్యులను అభినందించారు. అవయవదానంపై ప్రజల్లో చైతన్యం రావాలని ఆయన అన్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌లో మూడో ఆల్‌రౌండర్‌గా..




డెహ్రాడూన్: అఫ్గానిస్తాన్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో బంగ్లాదేశ్ చిత్తుగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఇక్కడ జరిగిన చివరి టీ20లో బంగ్లాదేశ్ ఓడిపోవడంతో సిరీస్‌లో వైట్‌వాష్ అయ్యింది. కాగా, బంగ్లా ఆల్‌రౌండర్ షకిబుల్ హసన్ సరికొత్త రికార్డు నమోదు చేశాడు. అఫ్గానిస్తాన్‌తో మూడో టీ20లో నజీబుల్లా జద్రాన్ వికెట్ తీసిన షకీబుల్.. అంతర్జాతీయ క్రికెట్లో 500 వికెట్లను ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా అన్ని అంతర్జాతీయ క్రికెట్‌లో 10 వేల పరుగులు, 500 వికెట్లు పడగొట్టిన మూడో ఆల్‌రౌండర్‌గా రికార్డు నెలకొల్పాడు.

అంతకుముందు దక్షిణాఫ్రికా క్రికెటర్ జాక్వస్ కల్లిస్, పాకిస్తాన్ క్రికెటర్ షాహిద్ అఫ్రిదిలు మాత్రమే ఈ ఫీట్ నమోదు చేశారు. ఈ ఇద్దరి కంటే వేగంగా షకిబుల్ ఈ క్లబ్ చేరడం విశేషం. దక్షిణాఫ్రికా విజయాల్లో కీలక పాత్ర పోషించిన కలిస్.. 519 మ్యాచ్‌ల్లో 25, 534 పరుగులు, 577 వికెట్లు సాధించాడు. తర్వాతి స్థానంలో ఉన్న షాహిద్ అఫ్రిది 524 మ్యాచ్‌ల్లో 11,196 పరుగులతో పాటు 541 వికెట్లను సొంతం చేసుకున్నాడు. షకిబుల్ హసన్ 302 మ్యాచ్‌ల్లోనే 10,102 పరుగులు చేయడతోపాటు 500 వికెట్ల మార్కును అందుకున్నాడు. కాగా, భారత్ తరపున కపిల్ దేవ్ మాత్రమే ఈ రికార్డుకు చేరువగా వచ్చాడు. టీమిండియా చరిత్రలోనే అత్యుత్తమ ఆల్‌రౌండర్‌గా పేరొందిన కపిల్ దేవ్... 356 మ్యాచ్‌ల్లో 9,031 పరుగులు చేయడంతోపాటు 687 వికెట్లు పడగొట్టాడు.

## రైల్వే వంతెనల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ
### మంత్రి సుజయకృష్ణ

విజయనగరం: రాష్ట్రంలో ఎక్కడ రైల్వే వంతెనలు అవసరమైన అక్కడ వంతెనలు మంజూరు చేసి త్వరితగతిన నిర్మించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర భూగర్భ గనుల శాఖామాత్యులు ఆర్.వి.సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. శనివారం జామి మండలం భీమసింగ్ వద్ద అలమండ -కోరుకొండ రైల్వేస్టేషన్ మధ్య 37.25 లక్షలతో నిర్మించిన రైల్వేబ్రిడ్జిని కేంద్ర మాజీమంత్రి, పార్లమెంటు సభ్యులు అశోక్‌గజపతిరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మంత్రి రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం పెద్దఎత్తున రోడ్లనిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు వేగవంతంగా పనులు చేపట్టడం జరుగుతున్నాదని అన్నారు.

జిల్లాలో పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బి శాఖల రోడ్లు నిర్మించటానికి సుమారు 1500 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటిని అదనంగా రాష్ట్ర పంచాయితీరాజ్‌శాఖామాత్యులు నారాలోకేష్ పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణానికి 250 కోట్లు మంజూరుచేశారని తెలిపారు. రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం వల్ల ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఉండటమే కాకుండా ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ ఈ వంతెన నిర్మాణం వలన ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రయాణాలు సజావుగా సాగే అవకాశం ఉందన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో భీమసింగ్ చక్కెర కర్మాగారానికి వెళ్ళే చెరకు వాహనాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యరకమానికి గజపతినగరం శాసనసభ్యులు డా.కె.ఎ.నాయుడు అధ్యక్షత వహించారు. విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహంతి చిన్నం నాయుడు, జామి జెడ్పీటిసి పి.వి.ఎస్.ఎస్. ప్రకాశరావుఎం.పి.పి.అప్పయమ్మ, ఆర్.అండ్.బి. ఎస్.ఇ. విజయశ్రీ ఇ.ఇ. కె.చంద్రన్, డి.ఇ.ఇ. కె.సత్య భాస్కర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎజెసిగా సీతారామారావు డిఆర్ఓగా వెంకటరావుల నియామకం

విజయనగరం : జిల్లాలో కీలకమైన అధికారుల పోస్టులు ఎట్టకేలకు భర్తీ అయ్యాయి. జిల్లా అదనపు జాయింట్ కలెక్టర్‌గా సీతారామారావును ప్రభుత్వం నియమించింది. ఇతను శ్రీకాకుళం జిల్లా వంశధార ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తూ పదోన్నతిపై విజయనగరం ఎజెసిగా వస్తున్నారు. అలాగే జిల్లా రెవిన్యూ అధికారి (డిఆర్ఓ)గా జె.వెంకటరావును నియమించారు. ఇక్కడ ఎజెసిగా పనిచేసిన కె.నాగేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న ఆరోపణలపై ఏసీబీ సోదాలు జరపడం, ఎజెసిని అరెస్టు చేయడం తెలిసిందే. నాటి నుంచి ఈ పోస్టులు ఇన్‌ఛార్జ్‌గా డిఆర్‌డిఎ, పిడి సుబ్బారావు వ్యవహరిస్తున్నారు. అలాగే డిఆర్ఓ ఆర్.ఎస్.రాజ్‌కుమార్ నెలరోజుల క్రితం ఉద్యోగ విరమణ పొందారు. ఈ పోస్టులో ఇప్పుడు వెంకటరావును నియమించారు.

జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రోజునే ఖాళీ పోస్టులన్నీ పక్షం రోజుల్లో భర్తీ చేయిస్తానని హరిజవహర్‌లాల్ ఇచ్చిన హామీ నెరవేరింది. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎజెసి, డిఆర్ఓ, విజయనగరం మున్సిపల్ కమిషనర్ పోస్టులు భర్తీ అయ్యాయి.

## ముగిసిన తూర్పు కోస్తా రైల్వే సమ్మర్ క్యాంప్

విశాఖపట్నంః తూర్పు కోస్తా రైల్వే గత నెల రోజుల నుంచి ( మే 9 నుంచి జూన్ 9 ) నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ ముగిసింది. సుమారు 500కు పైగా విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంప్‌లో పాలు పంచుకున్నారు.

వీరు అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, బాక్సింద్. చెస్, టేబుల్ టెన్నిస్, షటిల్ బాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, ఫిట్‌నెస్, యోగలలో శిక్షణ పొందారు. శిక్షణ తీసుకున్న విద్యార్థులకు పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను వారు అందజేశారు.

తూర్పు కోస్తా అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ కె. ధనుంజయరావు, గౌరవ అతిధులు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ వి.కె. సింగ్ సమక్షంలో బహుమతులు అందజేశారు.

## కవి సమయం

### 'నిసానీరు మానుకో'

ఎందుకురా...?
నిసానీరు త్రాగి చెడుదువురా
కసింతైన బుద్ధి పట్టరా
కాటికి పోడానికి తొందరొద్దురా
వయ్యస్సంత కరగేసుకుంటూ
కర్మకాలి నీకు యీ గతియా
రోగివై ఏడుస్తుంటావు
నిసానీరు పంచన పడివుంటావు
మాణిక్యం లాంటి మనిషివై
తాగుబోతు వైనావా...?
చావుకు దగ్గరేల రా...
బతికుండి సాధించరా...
సాధన సంపద బాటరా...
హితం గోరి పెంచింది తల్లి
అరచేతి శగపెట్టి,
లాలపోసి లాలించే తల్లి
గోరుముద్ద లెట్టింది
కడుపున పుట్టినందుకు
ఎంతవాడివౌతావనీ...
ఇల్లాలు ఏడుపుతో రోదన యింకెంతో
బిడ్డలు కళ్ళల్లో కనికారాయి
పసినోవళు నోర్లు కొట్టే తండ్రివి
ఇంటిలోనే నీతో ఇంతింతో పోరా...

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం.9290839512

## పంచాంగం

| మాసం : అధిక జ్యేష్ఠ ; తిథి : ఏకాదశి ఉ.8.01; అశ్విని రా.7.36; మ.వ.3.35ల 5.12; తె.వ.5.03ల | ఆదివారం 10-06-2018 |
|---|---|

a **మేషం** : విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. పాతమిత్రుల కలయిక కొత్త అనుభూతినిస్తుంది. b **వృషభం** : వైద్యులకు శస్త్రచికిత్స చేయునపుడు మెళుకువ అవసరం. ధన వ్యయం, చెల్లింపులలో మెలకువ వహించండి. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకు లెదుర్కోవలసి వస్తుంది.c **మిథునం** : ఆకస్మికంగా ప్రయాణాలు వాయిదాపడతాయి. స్త్రీలకు ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు అవసరం. భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అనుకూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు.d **కర్కాటకం** : రియల్ ఎస్టేట్ రంగాల వారికి ఊహించని చికాకులు ఎదురవుతాయి. గతంలో నిలిపివేసిన పనులు పునఃప్రారంభిస్తారు. ఖర్చులు పెరిగినా ప్రయోజనకరంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంపకాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు.e **సింహం** : సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యాలయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగవలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు.f **కన్య** : రాజకీయ నాయకులు సభలు, సమావేశాలలో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. మీ సమర్థతపై ఎదుటివారికి విశ్వాసం ఏర్పడుతుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధికం.g **తుల** : రావలసిన ధనం చేతికందడంతో రుణం తీర్చాలనే మీ యత్నం నెరవేరుతుంది. స్త్రీల పట్టుదల వల్ల కుటుంబ సౌఖ్యం అంతగా ఉండదు. దంపతుల మధ్య అన్యోన్యత నెలకొంటుంది. హోటల్, కేటరింగ్ రంగాల్లో వారు పనివారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరుత్సాహం కలిగిస్తుంది.h **వృశ్చికం** :నిత్యావసర వస్తు వ్యాపారులకు స్టాకిస్టులకు పురోభివృద్ధి. బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యానికి లోనవుతారు. దైవ సేవా కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటారు. కోర్టు వ్యవ హారాలు కొత్త మలుపు తిరుగుతాయి. మీ మాటే నెగ్గాలన్న పంతం విడ నాడండి.i **ధనుస్సు** : స్త్రీలు కుటుంబ పరిస్థితులతో సర్దుకుపోవడం క్షేమ దాయకం. నూతన పరిచయాలు మీ పురోభివృద్ధికి నాంది పలుకుతాయి. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కానవస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడ తాయి.j **మకరం** :మనశ్శాంతి కోసం కొన్ని విషయాల్లో సర్దుకు పోవటం క్షేమదాయకం. మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు.k **కుంభం** : మీ ఏమరుపాటుతనం వల్ల పత్రాలు విలువైన వస్తువులు చేజారిపోయే ఆస్కారం ఉంది. రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగుతున్నారు అని గమనించండి. ప్రముఖుల కలయికతో పనులు సానుకూలమవుతాయి.L **మీనం** : ఉపాధ్యా యులకు అదనపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టుపక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి. కాంట్రాక్టర్లకు రావలసిన బిల్లుల వసూలులో ప్రయాసలను ఎదుర్కొంటారు.

# అక్షింతల పరమార్థం తెలుసుకుందాం...

సంకీర్తన



### చంద్రుడికి ప్రీతిపాత్రం

నవగ్రహాల్లో ఒక్కో గ్రహానికి ఒక్కో ధాన్యాన్ని దానవస్తువుగా పేర్కొంటారు. ఆ రకంగా నవగ్రహాలలో చంద్రుడికి ప్రీతి కరమైన దానవస్తువు బియ్యం. జ్యోతిషశాస్త్రం ప్రకారం చంద్రుడు మనస్సుకు అధినాయకుడు. మనిషి మనసు, బుద్ధి, గుణము, తల్లి, వ్యసనము ఇత్యాదులన్నీ చంద్ర కారకాలే అని అన్నారు పెద్దలు. అందుకే మనిషిపై చంద్రుడి ప్రభావం ఎక్కువగా ఉం టుంది. ఆ చంద్రుడికి సంకేతమైన బియ్యం కూడా మనిషి మనస్సుపై ప్రభావం చూపుతుంది. మనోధర్మాన్ని నియంత్రిస్తాయి.

### దీవెన పరమార్థం

శాస్త్రీయంగా చూస్తే, మనిషి దేహం ఓ విద్యుత్ కేంద్రం. విద్యుత్ సరఫరాల్లో హెచ్చుతగ్గులు సాధారణం. ఈ వ్యత్యాసాలు మనిషి మనస్సు మీద, ఆరోగ్యం మీద ప్రభావాన్ని చూపుతాయి. మనుషుల్లో తమో, రజో, సాత్త్వికాలనే త్రిగుణాలకూ కారకము. పెద్దలు వధూవరులపై అక్షతలు చల్లి ఆశీర్వదించే సమయంలో, దేహం లోని విద్యుత్తులో కొంత బాగం ఈ అక్షతలను తాకు తాయి. ఆశీస్సులు ఇచ్చే వాళ్ల నుంచి, పుచ్చుకొనే వాళ్ల కొంత విద్యుత్ బదిలీ అవుతుంది.

ఈ కారణంగా అక్షతల ద్వారా పెద్దలలో ఉండే సాత్విక గుణం పిన్నలకు లభిస్తుందనేది మన నమ్మకం.

పెద్దలు, విద్వాంసులు, గురువులు, తల్లి దండ్రులు, అత్తమామలు వివాహ సమయంలో, శుభకార్యాలలో మనకు అక్షతలు వేసి శిరస్సును తాకి ఆశీర్వదించడంలోని ఆంతర్యం, పరమార్థం ఇదే!

### జీవుడికి సంకేతం

మరో సిద్ధాంతం ప్రకారం చూస్తే మనిషి దేహంలో విద్యుత్ కేంద్రాలు ఇరవై నాలుగు ఉంటాయట. వాటిలో ప్రధానమైనది శిరస్సు. ఇది విద్యుదుత్పత్తి కేంద్రమే కాదు. విద్యుత్ ప్రసార కేంద్రం కూడా. తలపై అక్షింతలు వేయడం ద్వారా వాటిలోని విద్యుత్‌ను గ్రహించి దేహానికి ప్రసారం చేస్తుంది శిరస్సు. అది సరే కాని! అక్షతలుగా ఉపయోగించే బియ్యానికి పసుపు కుంకుమలు కలపడం ఎందుకు? ఆయుర్వేదం ప్రకారం, చర్మ సంబంధ రోగాల్ని అడ్డుకునే శక్తి పసుపుకు ఉంది. పసుపు నుంచి తయారయ్యే కుంకుమకూ ఈ శక్తి ఉంది. అక్షతలు వేసే వారికి ఎలాంటి రోగ సమస్యలున్నా, పుచ్చు కొనే వాళ్ళకి అవి సోకకుండా ఈ పసుపు కుంకుమలు నివారిస్తాయట. అంతేకాక పసుపు కుంకుమలు శుభానికి సంకేతాలు కూడా. ఆధ్యాత్మికంగా చెప్పాలంటే జీవుడికి సంకేతం బియ్యం.

### భగవద్గీతలో ప్రస్తావన

అన్నాద్భవన్తి భూతాని అని మూడవ అధ్యాయంలో శ్రీకృష్ణ పరమాత్ముడు చెప్పాడు. జీవులు అన్నం చేత పుడతారట. ఈ అన్నం తయారీకి మనం ఉపయోగించే ధాన్యం బియ్యం. భగవంతునిపై అక్షతలు వేసి నమస్కరించడం అంటే, జీవుడు ఈ అన్నంలో పుట్టీ, తిరిగి ఈ జీవుడిని భగవంతుడిలోకి చేర్చడమే. అక్షతలలో ఇంతటి పరమార్థం గోచరిస్తుంది.తెలుగులో ఈ అక్షతలని తలంబ్రాలు లేదా తలబ్రాలు అని కూడా అంటారు. తలను:తల యందు పోయబడే, ప్రాలు:బియ్యం అని అర్థం.

### ధాన్యలక్ష్మికి ఆహ్వానం

పూర్వం వధువు ధాన్యలక్ష్మిగా చెప్పబడింది. ఈ తలంబ్రాల కార్యక్రమంలో బియ్యానికి ఒక ప్రత్యేకత ఉంది. ఓ వధువా! నీవు మా ఇంటికి వచ్చాక, మన ఇంట ధాన్యం ఇలా కుప్పతెప్పలుగా విరివిగా ఉండి, మన జీవనానికి ఆధారభూతమైన ధాన్యంతో మనం నిత్య సంపదల వాళ్ళమై తులతూగుతూ ఉండాలి అనే భావానికి అనుగుణంగా ఈ తలంబ్రాల కార్యక్రమం సాగుతుంది.

### వివాహకర్మ పరమార్థం

వరుడు, వధువు శిరస్సులపై తలంబ్రాలు పోసుకొనే దానికి ముందు, వరుడు ముందుగా వధువు చేతిని దర్భతో తుడిచి, దోసిలిలో రెండు మార్లుగా బియ్యాన్ని వేసి, ఆ మీదట పాలని కొద్దిగా చల్లి తలంబ్రాలకి సిద్ధం చేస్తాడు. తలంబ్రాలు వేసాక వధువు ఇలా చెయ్యాలని ఒక పద్ధతి చెబుతుంది. ఈ కాలంలో పురోహితులే చేయించి పోయిస్తున్నారు.ఈ కన్య వంశాన్ని తరింపజేయుగాక పుణ్యం వృద్ధి చెందుగాక.

# టిటిడిని ప్రక్షాళన చెయ్యాల్సిందే

- రమణ 'అంశా'లపై ప్రభుత్వం జవాబు చెప్పాల్సిందే
- అత్యున్నత ఆలయాన్ని అప్రతిష్ట పాలు చెయ్యొద్దు
- వివిధ పీఠాల స్వామీజీల హితవు



తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రపంచంలోని కోట్లాది మంది హిందువుల మనోభావాలతో ఆటలాడుతున్న పాలక మండలి తీరును మార్చుకోవాలని, దీన్ని అప్రతిష్ట పాటు చెయ్యవద్దని హంపీ విరూపాక్ష పీఠాధిపతి విద్యాగణేషానంద భారతీస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో వివాదాలకు నిలయంగా మారిన టిటిడి ని తక్షణం ప్రక్షాళన చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. టిటిడి అధికారుల మొండి వైఖరికి నిరసనగా పలువురు స్వామీజీలు శనివారం తిరుపతిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ టీటీడీలో పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. తిరుమలలో పరిస్థితులపై భక్తులు సైతం ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మాజీ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులు లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని భారతీ స్వామి డిమాండ్ చేశారు. ఇప్పడికే టిటిడిలో వివిధ హోదాల్లో ఉద్యోగాలు చేస్తున్నవారిలో వందల సంఖ్యలో అన్యమతస్తులు ఉన్నారని, వారిని హిందూ ధార్మిక సంస్థ నుంచి బయటకు ఎందుకు పంపడం లేదని ప్రశ్నించారు.

సభ్యులకి ఆగమ జ్ఞానం తెలియక్కర లేదా?

టీటీడీ బోర్డులో సభ్యులుగా నియమితులు అయ్యేవారికి ఆగమ సంప్రదాయాలు తెలిసి ఉండాలని పీఠాధిపతులు పేర్కొన్నారు. ధనవంతులు, పార్టీలకు చెందినవారూ, ముఖ్యమంత్రి, మంత్రుల వద్ద ప్రాపకం ఉంటె చాలని, ఇలా టిటిడి బోర్డు సభ్యులు అయి పోవచ్చని ఎద్దేవా చేశారు కమలానంద భారతి. ప్రస్తుతం బోర్డులో అలాంటి వ్యక్తులు లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీవారి పింక్ వజ్రం పగిలిపోయే ఆస్కారం లేదని చెప్పారు. పూలు, నాణెలు పడినంత మాత్రాన వజ్రాలు పగిలిపోతాయా? అని ప్రశ్నించారు. టిటిడిలో జరుగుతున్న అనాచారాలపై పలువూరు పీఠాధిపతులు తిరుపతి లో సమావేశం అయ్యారు. ప్రధానంగా ఆలయ అర్చకత్వం, సన్నిధి, గొల్లల, అర్చన విధానం, ఆగమ సంప్రదాయం, తదితర అంశాల పై, వంశపారంపర్య పరంపరలపై చర్చించనున్నారు. తమకు ఏ రాజకీయ పార్టీ తోనూ సంబంధాలు లేవని, కేవలం తిరుమల శ్రీనివాసుని ఉన్న సంబంధంతో మాత్రమే ప్రశ్నిస్తున్నామన్నారు.

## అణు విద్యుత్ ప్లాంట్‌పై పవన్‌కు అవగాహన లేదు

- వైకాపావి రాజకీయ డ్రామాలు
- ఏపీ టీడీపీ అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు



శ్రీకాకుళం: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఏపీ టీడీపీ అధ్యక్షుడు, మంత్రి కళా వెంకట్రావు మండిపడ్డారు. కొవ్వాడ అణు విద్యుత్ ప్లాంట్‌పై పవన్‌కు అవగాహన లేదని, అందుకే అలా మాట్లాడుతున్నారని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ రాజకీయ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. ప్రతివారం కోర్టుకు హాజరయ్యే జగన్ తమపై విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీతో కుమ్మక్కై జగన్ కేసుల మాఫీకి ప్రయత్నిస్తున్నారని కళా వెంకట్రావు ఆరోపించారు.

## ప్రాణం తీసిన స్టాక్ మార్కెట్ మోజు

స్టాక్‌మార్కెట్‌లో లావాదేవీలంటే ఆషామాషీ వ్యవహారం కాదు. జూదాన్ని తలపించే షేర్ మార్కెట్ వ్యాపారం చేయాలంటే మార్కెట్‌పై అవగాహన, నిపుణుల సలహాలు, సూచనలు చాలా అవసరం. లేదంటే ప్రాణాలతో చెలగాటమే. షేర్ మార్కెట్‌లో కోట్లాది రూపాయలను పోగొట్టుకుని ఆత్మహత్య లకు పాల్పడిన ఘటనలు కోకొల్లలు. అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే బలైపోయిన ఉదంతాలు కూడా చాలానే ఉన్నాయి. తాజాగా షేర్? మార్కెట్ నష్టాలకు ఓ యువతి ఆహూతై పోయింది.

హైదరాబాద్: విశాఖపట్నానికి చెందిన సుష్మ(27) స్టాక్‌మార్కెట్లో భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టింది. అవగాహనాలోపమో, అత్యాశో, ఏ మాయాజాలమో ఏమోగానీ ఆమె పెట్టుబడులన్నీ ఆవిరైపోయాయి. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుష్మ హైదరాబాద్ మాదాపూర్‌లోని ఒక హోటల్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

నిన్న రాత్రే సుష్మ ముంబై నుంచి హైదరాబాద్‌కు వచ్చినట్టు తెలుస్తోంది. సుష్మ ఆత్మహత్యకు షేరు మార్కెట్ వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలే కారణమని పోలీసులు తెలిపారు.

ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## వైకాపా అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పిస్తాం

రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి



కంచరపాలెం: వై.ఎస్.ఆర్.సి.పి. అధికారంలోకి వస్తే ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పిస్తామని రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు వైసీపి నగర ప్రచార కమిటీ అద్యక్షుడు బర్కత్ అలీ ఆధ్వర్యంలో జీవీఎంసీ 40వ వార్డు పరిధి మర్రిపాలెం ఈద్ గా వద్ద శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన నగరంలో పలు మస్జీద్‌ల నుండి వచ్చిన ముస్లిం సోదరులతో కలిపి ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వాలు ముస్లిం మైనారిటీలను నిర్లక్ష్యం చేస్తున్నాయని నాడు దివంగత నేత వై .ఎస్ .రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషను కల్పించారని వై.ఎస్. జగన్ అధికారం లోకి వస్తే తండ్రి ఆశయ సాధనకు అనుగుణంగా ముస్లింలకు మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతామన్నారు .

### ఈద్ గా స్థలంపై శాశ్వత పరిష్కారం చూపాలి

ఈద్ గా స్థలంపై శాశ్వత పరిష్కారం చూపాలానికోరుతు స్థానిక ముస్లిం సోదరులు విజయ్ సాయి రెడ్డికి వినతి పత్రం సమర్పించారు . బి.ఆర్ .టి .ఎస్ రహదారుల నిర్మాణ పనుల్లో ఈద్ గా ముస్లిం ప్రార్థన స్థలం కోల్పోయామని ఇప్పటికి పదేళ్లు గడిచినా సంబంధిత అధికారులు ప్రత్యమ్నాయ స్థలం కేటాయించలేదని అన్నారు. గతంలో ఈ ప్రాంతాన్ని సందర్శించిన ఆర్ .అండ్ .బి మంత్రి అయ్యన్న పాత్రుడు పది రోజుల్లో సమీపంలో ఆర్ .అండ్ .బి శాఖకు చెందిన స్థలాన్ని ఈద్ గాకు కేటాయిస్తామని హామీ ఇచ్చారని నెలలు గడిచినా ఇప్పటికీ స్థలం కెటాయించలేదని ఆయన వద్ద మొరపెట్టుకున్నారు. ఇందుకు స్పందించిన ఆయన సమస్య పరిష్కరానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు .

### మస్జీద్ -ఈ -అల్ ఖాదిర్‌కు జనరేటర్ వితరణ

ఈ మేరకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో మస్జీద్ -ఈ -అల్ ఖాదిర్‌కు వైసీపి నగర ప్రచార కమిటీ అధ్యక్షుడు బర్కత్ అలీ జనరేటర్ వితరణ ఇచ్చారు ఈసందర్బంగా విజయ్ సాయి రెడ్డి చేతుల మీదుగా మస్జీద్ కమిటీ సభ్యులకు జనరేటర్ తాళాలను అందజేశారు. అంతకు ముందు స్థానిక ముస్లిం సోదరులు, జాకీర్ హుస్సేన్ నగర్ మస్జీద్ కమిటీ సభ్యులు బర్కత్ అలీ స్థానిక మస్జీద్‌లకు అందిస్తున్న సహకారాన్ని అభినందిస్తూ విజయ్ సాయి రెడ్డిని బర్కత్ అలీని శాలువాతో సన్మానించారు . కార్యక్రమంలో జెసిపి సత్తార్ ఖాన్, వైసీపి జిల్లా అద్యక్షుడు గుడివాడ అమర్ నాద్, విశాఖ పార్లమెంట్ ఇంచార్జ్ తైనాల విజయ్ కుమార్, నగర అద్యక్షుడు మళ్ల విజయ్ ప్రసాద్, ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్తలు సత్తి రామకృష్ణ రెడ్డి, పసుపులేటి ఉషాకిరణ్, సమీప మస్జీద్ కమీటీ సభ్యులు, స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాలకు అనుగుణంగానే ఇసుక తవ్వకాలకు అనుమతి

జిల్లా కలెక్టర్ డా. ఎం. హరిజవహర్‌లాల్



విజయనగరం : జిల్లాలో ఇసుక తవ్వకాలను చట్టాలు నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలకు అనుసరించి మాత్రమే ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వాలని జిల్లా మైన్స్ అధికారులకు జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్ లాల్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ చాంబర్‌లో ఇసుక తవ్వకాలపై జరిగిన జిల్లా స్థాయి కమిటీ సమీక్షలో పాల్గొని తవ్వకాల ప్రగతిని సమీక్షించారు. జిఓ నెం.104లోఏపి నిర్దేశిత ప్రదేశాలలో తవ్వకాలుఎంతమేరకు, ఎంత లోతు వరకు చెయ్యాలో నిబంధనలు ఉన్నాయన్నారు. అదేవిధంగా బ్రిడ్జిలు, కల్వర్టులు, రహదారులకు ఎంత దూరంలో ఇసుక తవ్వకాలుజరపాలనే మార్గదర్శకాలు ఉన్నాయని వాటిని ఎవ్వరూ అధిగమించ రాదన్నారు. ఆ ఆదేశిక సూత్రాలు అమలుకు రెవిన్యూ మరియు పోలీస్అధికారుల సహకారాన్ని నిర్భయంగా తీసు కోవచ్చన్నారు. తవ్వకాలకై సమర్పించిన దరఖాస్తులు రెవిన్యూ అధికారుల నుండి గనుల శాఖవద్దకు వచ్చినప్పు డు నిబంధనలు సరిపోయినచో వెంటనే అనుమతించాలని గనుల శాఖ అధికారులను ఆదేశించారు. అక్రమ తవ్వకాలుజరుపుతున్న వ్యక్తులు బెదిరింపులకు పాల్పడిన ప్పుడు పోలీస్, రెవిన్యూ శాఖలవద్దకు ఫిర్యాదు చేసి వాటిని ఆపించాలని, ఇందుకు జిల్లా పరిపాలనా అధికారుల నుండి సంపూర్ణ సహకారం లభిస్తుందని హామీ ఇచ్చారు. ఇసుక తవ్వకాలకు వచ్చిన దరఖాస్తుల పెండింగ్‌ననఱు సమీక్షిస్తూ ఈ దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి ఏ చర్యలు తీసుకోవాలో పరిశీలించి సంయుక్త కలెక్టర్ వారిసహకారం తీసుకొని దరఖాస్తుల పెండెన్సీని కనీస స్థాయికి నెలలోపునే తీసుకురావటానికి చర్యలుతీసుకొని చర్యలు నివేదిక తనకు పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలోసంయుక్త కలెక్టర్ కె.వెంకటర మణారెడ్డి, విజయనగరం, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు జె.వి. మురళి, సుదర్శనదొర, గనులశాఖ సహాయ సంచాలకులు ఎస్.వి.ఎన్. సత్యనారాయణ, పోలీసు అధికారులు,రోడ్ల రవాణా సంస్థ అధికారి మురళికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



రోడ్ సేఫ్టీపై అవగాహన సదస్సు ర్యాలీని ప్రారంభిస్తున్న విశాఖ నగర సీపీ యోగానంద్ మరియు ముఖ్య పోలీసు అధికారులు

## మిస్టర్ మేరీడ్ ట్రోఫీ ఆవిష్కరణ



విశాఖపట్నం : వీరుమామ వీటీం ఈవెంట్స్ మరియు సిఎంఆర్, స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో పితృదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నాన్నకు ప్రేమతో పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో ఈ సంవత్సరం జూన్ 17 వతేదీన అంతర్జాతీయ పితృదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్య క్రమాలు నిర్వహిస్తున్నట్టు వీటీం సంస్థ సిఈఓ వీరుమామ తెలిపారు. ఈ సంవత్సరం వేడుక లలో భాగంగా డాషింగ్ డాడ్, మిస్టర్ మేరీడ్ పోటీలు నిర్వహిస్తున్నామని, ఈ పోటీల్లో విజేతలకు మిస్టర్ మేరీడ్ టైటిల్‌తో పాటు బహుమతులు అందజేస్తామని ఈ కార్యక్రమం భారతదేశంలోని మొట్టమొదటి సారి జరుగు తుందని, పాల్గొనదలిచిన వారు ఎటువంటి ప్రవేశ రుసుము కట్టవలసిన అవసరం లేదని మరిన్ని వివరాలకు 9030598236 నెంబర్‌ను సంప్రదించవచ్చును. ఈ కార్యక్రమలో ముఖ్య అతిధిగా మానవ వనరుల శాఖామాత్యులు గంటా శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. ఆయన చేతుల మీదుగా మంత్రి గంటా ట్రోఫీని ఆవి ష్కరించారు.



*విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామి వారు జూలై 27వ తేదీన ఋషికేశ్ గంగా తీరంలో చాతుర్మాస్య దీక్ష ప్రారంభించనున్నారు. చాతుర్మాస్య దీక్ష సమయంలో ప్రతీ ఏటా నిర్వహించే సాధు సంతువుల సమావేశములు జరపాలని పీఠం ధర్మాధికారి జి . కామేశ్వర శర్మను స్వామివారు ఆదేశించారు . స్వామివారి ఆదేశానుసారం ధర్మాధికారి ఋషికేశ్ , హరిద్వార్ పరిసర ప్రాంతాలలో గల పలువురు మఠాధిపతులు , పీఠాధిపతులను దర్శించి చాతుర్మాస్య ఆహ్వాన పత్రికను అందజేశారు . ఈ ఆహ్వానాలలో భాగంగా ఋషికేశ్ కైలాసాశ్రమ మండలేశ్వరులు స్వామి దివ్యానంద సరస్వతీ స్వామివారికి ధర్మాధికారి చాతుర్మాస్య ఆహ్వాన పత్రం అందజేశారు.*

## అండర్-19 జట్టు ఎంపికలో ద్రవిడ్ హస్తం..!

న్యూఢిల్లీః కోచ్ రాహుల్ ద్రవిడ్ సూచనలను అనుసరించే భారత అండర్-19 జట్టుని ఎంపిక చేసినట్లు సెలక్షన్ కమిటీ సభ్యుడొకరు వెల్లడించారు. ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లందరికీ అవకాశం దక్కాలనే ఉద్దేశంతో.. అండర్-19 ప్రపంచకప్‌కి ఒక్కసారి ప్రాతినిథ్యం వహించిన వారికి రెండోసారి ఛాన్స్ ఇవ్వకూడదని ద్రవిడ్ ఓ పాలసీని రూపొందించినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం శ్రీలంక పర్యటన కోసం ఎంపిక చేసిన భారత అండర్-19 జట్టులో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే.

రెండేళ్లకి ఒకసారి జరిగే అండర్-19 ప్రపంచకప్ కోసం ద్రవిడ్.. అన్ని రాష్ట్రాల యువ క్రికెటర్లని వివిధ పోటీల ద్వారా పరీక్షిస్తాడు. అంతిమంగా టోర్నీకి ఆరు నెలల ముందు ఓ తుది జట్టుని ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇస్తాడు. ఈ తరహా శిక్షణతోనే ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసిన అండర్-19 ప్రపంచకప్‌లో భారత జట్టుని విజేతగా నిలిపాడు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com